ANDHRA JYOTI Vijayawada. Regd. No: H. 548

ఉదయం

Telephone 1343

122019

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-25	3-75
మూడు మాసాలకు	9-50	11-25
ఆరు మాసాలకు	19 00	22-50
సంవత్సరానికి	38-00	45-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ.2.

భవనం పేరుపై రగడ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 — వివాహమైన స్త్రీ దుష్టిలోపాలైనప్పుడు తండ్రిదగ్గరికి వెడుతుందా? తల్లి దగ్గరికి వెడుతుందా? ఈ వివాదం నిన్న ఇక్కడ దుర్గతిపాలైన స్త్రీల శరణాలయ శంకుస్థాపనోత్సవం జరిగినప్పుడు ఉత్పన్నమైంది. అఖిలభారత మహిళాసభ అధ్యక్షురాలు శ్రీమతి రూత్‌వాలా అవదకులోపైన స్త్రీ తల్లి దగ్గరికి వెళ్ళడానికి సాధారణంగా ఇష్టపడతారు కాబట్టి ఈ భవనానికి 'మాతృగృహం' అని నామకరణం చేయాలని కొందరు వాదిస్తున్నారని గాదలకులోపైన స్త్రీ తండ్రిదగ్గరికి వెళతారని మరి కొందరు అంటున్నారని చెప్పారు. ఈ అభిప్రాయభేదం కారణంగా ఆదిలో 'పితృగృహం' అని నామకరణం చేయదలచిన భవనానికి పేరు పెట్టడం ప్రస్తుతానికి ఆగిపోయింది

సంపుటి 6 :: సంచిక 237 | విజయవాడ, మార్చి 1 1966 మంగళవారం | 6 పేజీలు :: 10 పైసలు

"తక్కువ భారంతో ఎక్కువ ప్రతిఫలం"

దేశరక్షణ, ఆర్థిక పురోభివృద్ధి దృష్ట్యా 101 కోట్ల మేరకు కొత్త పన్నుల ప్రతిపాదనలు చేస్తూ కేంద్ర మంత్రి ఉద్ఘాటన

సిగరెట్లు, చుట్టలు, ముడిపొగాకుపై 30 శాతం సుంకం హెచ్చింపు

డీసెల్ ఆయిల్, పంచదార, ప్రత్తినూలు, వస్త్రాలు, సోడియంసిలికేట్‌లపై పన్ను పెంపుదల

ఖర్చుమీద పన్ను పూర్తిగా రద్దు | రాబడిపై పదిశాతం సర్‌ఛార్జీ: మినహాయింపుల రాయితీ | బహుమతిపన్ను తగ్గింపు: బోనస్ పన్ను తొలగింపు | రాష్ట్రాలమధ్య అమ్మకాలపై పన్ను రేటు పెంపుదల

బడ్జెట్టు మొత్తం లోటు 117 కోట్లలో కొత్త పన్నులు పోగా నికరపు లోటు 15 కోట్లు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 —

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ శచీన్‌చౌధురి నేడు లోక సభకు సమర్పించిన 1966 - 67 సంవత్సరపు బడ్జెట్టు ప్రతిపాదనలో 101.51 కోట్ల రూపాయల మేరకు అదనంగా ప్రత్యక్ష, పరోక్షపు పన్నులను విధించ సంకల్పించినట్టు తెలిపారు.

సిగరెట్లు, చుట్టలు, ముడిపొగాకుపై నూటికి 30 వంతులు సుంకం హెచ్చించాలని ఆయన సూచించారు.

చక్కెరపై ఆయన విధించ సంకల్పించిన అదనపు సుంకాన్ని కిలోకు ఎనిమిది నుంచి తొమ్మిది పైసల వరకు ధర పెరగగలదు

బడ్జెట్ మొత్తం లోటు 117 కోట్ల రూపాయల కొత్త పన్నులుపోగా 15 కోట్ల నికరపు లోటు వుండగలదని అంచనా వేసినట్టు మంత్రి వివరించారు.

దిగుమతి సుంకాలను కొద్దిరోజుల క్రితమే క్రమబద్ధంచేయడం జరిగినందున దిగుమతి పన్నులలో మార్పులు వుండవని ఆర్థిక మంత్రి సూచించారు. అయితే ఎక్సైజు సుంకాలలో మాత్రం కొద్ది మార్పులు వుండగలవన్నారు.

సిగరెట్లపైన, ముడిపొగాకుపైన డ్యూటీని 25 శాతం పెంచాలని ప్రతిపాదించారు. ఈ హెచ్చింపుల ఫలితంగా అదనపు ఆదాయం 9 కోట్లు వుండగలదని అంచనా. ఈ హెచ్చింపు ఫలితంగా ఖరీదైన సిగరెట్ల పెట్టెధర అయిదుపైసలవరకు పెరగవచ్చును.

డీసెల్ ఆయిల్‌పై డ్యూటీ

ఇతరత్రా విద్యుత్తుగా పేర్కొనబడని రకాల డీసెల్ ఆయిల్‌పై ఎక్సైజ్ పన్నును కిలోలీటరుకు 65 రూపాయలు పెంచాలని ప్రతిపాదించారు. ఈ మార్పువల్ల 5.35 కోట్లు అదనపు ఆదాయం రాగలదనిఅంచనా.

రేయాకుతోటల పెంపకం విస్తరణలను ప్రోత్సహించేవిధంగా అభివృద్ధిఅలవెన్సులో కొన్ని మార్పులను ఆర్థికమంత్రి ప్రతిపాదించారు.

ఎక్సైజు సుంకాలలో మార్పులవలితంగా అదనంగా 52 86 కోట్లు ఆదాయం రాగలదని అంచనా వేశారు. దీనిలో 10 08 కోట్లు రాష్ట్రాలకు వాటాగా లభిస్తుంది.

ఆదాయం పన్ను పరిమితులలో మార్పులు

ఆదాయం పన్ను చెల్లింపవలసిన పరిమితి వ్రణ్ణాదాయల విషయంలో రెండువేలనుంచి 2500 వరకు, వివాహితులై సంతానసంఖ్య ఒకటి మాత్రమే వున్న వారి విషయంలో ఈ పరిమితిని 4300 నుంచి 4800 కు పెంచాలని ప్రతిపాదించారు. దీని ఫలితంగా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం 3 5 కోట్లు తగ్గనున్నదని అంచనా.

కేంద్ర కూలీలో తయారయ్యే వస్త్రాలపై డ్యూటీ హెచ్చింపును ఆర్థికమంత్రి ప్రతిపాదించారు. అయితే మరకనూలు వస్త్రాలకు ఈ హెచ్చింపు వర్తించరాదని సూచించారు.

ఖర్చులపన్ను ఎత్తివేతను ఆర్థికమంత్రి ప్రతిపాదించారు.

ప్రత్యక్షపన్నులలో మార్పులు

ప్రత్యక్ష పన్నులతోకూడా కొన్నిమార్పులను ఆర్థికమంత్రి ప్రతిపాదించారు.

వ్యక్తుల ఆదాయంపై పన్ను మినహాయింపు పరిమితిని 500 రూపాయల వరకు పెంచాలని ప్రతిపాదించారు.

వ్యక్తిగత ఆదాయం పరిమితిపై మినహాయింపును మూడువేల రూపాయలనుంచి 3,500 రూపాయలకు పెంపుదల చేయాలని సూచించారు.

సోడియం సల్ఫేట్ కార్బొనేట్, డయాక్సైడ్‌లపై కొద్దిగా ఎక్సైజ్ సుంకాన్ని పెంచాలని కూడా సంకల్పించారు.

యూన్యూయిటీ డిపాజిట్ల పరిమితి మినహాయింపును 15వేలనుంచినుంచి 25వేల వరకు పెంపుదల చేయాలని సూచించారు.

15 వేలనుంచి 25 వేలవరకు కలవారు కూడా యూన్యూయిటీ డిపాజిట్లను పన్నుమినహాయింపుతో చేయవచ్చునని సూచించారు.

ఆదాయాలపైన 10 శాతం ప్రత్యేక సర్‌ఛార్జిని విధించమన్నట్టు కూడా ఆయన ప్రకటించారు. ఈ విధింపువల్ల 25 68కోట్లు లభించగలదని మంత్రి సూచించారు.

బహుమతి పన్నును తగ్గించాలని, మినహాయింపు పరిమితిని అయిదువేలనుంచి 10 వేలకు పెంచాలని కూడా సూచించారు.

కంపెనీలపన్నులో కొంతరాహితీని ఆర్థిక మంత్రి సూచించారు. అయితే కంపెనీల ఆదాయంపై సాధారణ పన్ను రేట్లను 10 శాతం పెంపుదల చేయాలని సూచించారు.

బోనస్ చెల్లిస్తున్న వ్యవసాయ వ్యాపారసంస్థలపై ప్రస్తుతం విధిస్తున్న 12 5 శాతాన్ని రద్దుచేయాలని సూచించారు.

సాయుధదళాల సత్యుల విధంగానే కర్తవ్య నిర్వహణలో మరణించిన పోలీసుల సత్యులను కూడా ఎస్టేటు డ్యూటీల నుంచి మినహాయిస్తారు.

విదేశీ కంపెనీలతో సహకారం కుదిరివున్న భారతీయ కంపెనీలకు వచ్చే దివిడెండ్లపై పన్నుల రేట్లలో కొంత కన్సెషన్ కలిగించాలని సంకల్పించినట్టు ఆర్థికమంత్రి ప్రకటించారు.

ఈ కన్సెషన్ నూటికి 25 వంతులవరకు వుండవచ్చునన్నారు.

కొన్నివర్గాలవారికి ఎస్టేట్ డ్యూటీ రేట్లు హెచ్చింప సంకల్పించినట్టు ఆయన ప్రకటించారు.

ఒకటినుంచి రెండు లక్షలవరకు ఆదాయం వచ్చే వర్గాలపై ఈక్విటీ డ్యూటికి 8 వంతులనుంచి పదివంతులవరకును, మూడున్నర లక్షలనుంచి అయిదులక్షల వరకు, వచ్చేవారిపై నూటికి 15 నుంచి 25 వంతుల వరకును, అయిదునుంచి పది లక్షల వరకు వచ్చేవారిపై నూటికి 25 నుంచి 30 వంతుల వరకును వుండగలదు.

వర్‌టాక్సుపై 5 6 కోట్లు మినహాయింపు తర్వాత కార్పొరేట్ పన్నుల మూల రేట్లలో మార్పులవల్ల 43 46 కోట్ల రూపాయలు రాగలవని ఆర్థికమంత్రి చెప్పారు.

అభివృద్ధి రిబేట్ ఇన్వెస్టుమెంట్‌లో ఉత్పత్తి అయినట్టి, న్యూస్‌ప్రింట్, ముద్రణ యంత్రాలను చేర్చాలని ఆయన కోరారు.

అంతర్ రాష్ట్రాల అమ్మకాల విషయంలో సేల్స్‌టాక్సు రేటును జులై ఒకటవ తేదీ నుంచి నూటికి రెండు వంతులనుంచి మూడు వంతులకు పెంచాలని సంకల్పించారు.

దీనివల్ల ఒక పూర్తి సంవత్సరంలో 19 కోట్ల రూపాయల ఆదాయం రాగలదు

పన్నుల ప్రతిపాదనలో తాను చేసిన మార్పులను గురించి శ్రీ చౌధురి వివరిస్తూ ఎక్సయిజుసుంకాలలో మార్పులవల్ల 52 86 కోట్ల రూపాయలు రాగలవన్నారు.

(మిగతా 5 వ పేజీలో)

అధికార భాషా బిల్లు

మార్చి 27 వ తేదీన అసెంబ్లీలో ప్రతిపాదన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 28— మార్చి 27వ తేదీన అధికార భాషాబిల్లును అసెంబ్లీలో ప్రతిపాదించడం జరుగుతుందని, డిప్యూటీ స్పీకర్ శ్రీ వానుదేవనాయర్ నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

యూనివర్సిటీ సవరణ బిల్లులను ఏప్రిల్ ఒకటవ తేదీన ప్రతిపాదిస్తారు. ఈసారి రెండు ఆదివారాలలో కూడా సమావేశాలు జరుగుతాయి.

బడ్జెట్‌పై సాధారణ చర్చ మార్చి 4 వ తేదీతో ముగుస్తుంది. 5 వ తేదీనుంచి శాఖల వారీగా బడ్జెట్ డిమాండ్లపై చర్చ ప్రారంభమవుతుంది.

సంత్ ఫతేసింగ్ నిరాహారదీక్ష వాయిదా

అమృతసర్, ఫిబ్రవరి 28 — పంజాబీ సుబా సమస్య పై తన నిరాహారదీక్షను మార్చి 2వ తేదీ వరకు వాయిదా వేసుకొనినన్నట్టు అకాలీనాయకుడు శ్రీ సంత్‌ఫతేసింగ్ నేడిక్కడ ప్రకటించాడు.

ఫైనాన్స్ బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28— 1966-67 బడ్జెట్టు ప్రతిపాదనలను అమలు పరచే నిమిత్తం ఆర్థిక మంత్రి నేడు లోకసభలో ఫైనాన్స్ బిల్లును ప్రతిపాదించారు.

రక్షణకు అదనంగా 29 కోట్లు, ప్రణాళిక పెట్టుబడి 2081 కోట్లు

సర్దుబాట్ల పిదప మొత్తంమీద లోటు 117 కోట్లు వుండగలదని ప్రకటన

దేశంలో 280 కోట్లు, విదేశాలలో 460 కోట్ల ఋణ సేకరణ

కొత్త సంవత్సరంలో రెవిన్యూ ఖాతాలో ఆదాయం 2617 కోట్లు; వ్యయం 2407 కోట్లు

1966-67 బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ శచీంద్ర చౌధురి లోకసభలో ప్రతిపాదిస్తూ మొత్తంమీద 117 కోట్ల లోటు వుండగలదని ప్రకటించారు. రక్షణకు అదనంగా 29 కోట్లు, ప్రణాళికకు 2081 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28—

ప్రస్తుత పన్నులపై వచ్చే సంవత్సరం ఆదాయం 2617 కోట్లుకాగా రెవిన్యూ కాతాలో వ్యయం 2407 కోట్లు వుండగలదని వివరించారు. రెవిన్యూ కాతాలో 210 కోట్లు మిగులువుంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు సవరించిన అంచనాలకంటె 72 కోట్లు ఈ మొత్తం తక్కువ.

వచ్చే సంవత్సరానికి మార్కెట్టునుంచి 280 కోట్లను, విదేశాలనుంచి 460 కోట్ల రూపాయలను అప్పుగా సేకరించదలచారు.

రక్షణకు అదనంగా 29 కోట్లను కేటాయించాలని ఆర్థికమంత్రి సూచించారు.

రానున్న ఆర్థిక సంవత్సరానికి కేంద్రానికి, రాష్ట్రాలకు ప్రణాళిక పెట్టుబడిగా 2081 కోట్లను ప్రత్యేకించాలనికూడా మంత్రి ప్రతిపాదించారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 165 కోట్ల మేరకు లోటు వున్నట్టు తేలిందని మంత్రి చెప్పారు.

వచ్చే సంవత్సరం ప్రణాళిక పెట్టుబడి నిదుటికంటె 144 కోట్లు తక్కువగా వుంటుందని ఆయన తెలిపారు.

రాష్ట్రాల పెట్టుబడిలో 505కోట్లు కేంద్రం నుంచి సహాయంగా లభిస్తుందని. రాష్ట్రాల సాధన సంపత్తి నుంచి 421 కోట్లను సమకూర్చుకొనవలసి వుంటుందని ఆయన అన్నారు.

ప్రయివేట్‌రంగం విశ్వాసాన్ని పెంపొందించి, పరిశ్రమలు పెట్టడంతోపాటు పబ్లిక్‌రంగం పరిశ్రమలను సమర్థంగా నిర్వహించడానికి తగు ఏర్పాట్లు చేయడానికికూడా ప్రాధాన్యత మిచ్చినట్టు శ్రీ చౌధురి వివరించారు.

ఎగుమతులను ప్రోత్సహించడానికి బలీయమైన, స్థిరమైన ప్రాతిపదికకోసం ప్రస్తుత చర్యలను విస్తృతపరచడం, మార్పుతం జరుగుతుందని శ్రీ చౌధురి వాగ్దానంచేశారు.

మనం శాంతికోసం పాటుపడుతున్నా, దేశరక్షణ విషయం అప్రమత్తంగా వుండవలసిందేనని, అందుచేత రక్షణ వ్యయం ఎక్కువ చేయక తప్పదని ఆయన తెలియజేశారు.

సంఘ శ్రేయస్సు దృష్ట్యా పెట్టుబడి మార్కెట్టును పునరుద్ధరించడం, ప్రయివేట్ రంగంలో పొదుపు చేసిన సొమ్మును వరిశ్రమలలో ఈక్విటీ పెట్టుబడి పెట్టడానికి వీలైనంత వరకు ప్రోత్సహించడం అత్యవసరమని మంత్రి స్పష్టం చేశారు.

ఏ. ఎల్. 480 ఋణం కింద భారతీయ సర్దుబాటును మినహాయించి, పెట్టుబడి ఖాతాలో మొత్తం చెల్లింపులు 1952 కోట్ల రూపాయలు వుండగలదు. ఈ మొత్తాన్ని రెవిన్యూ ఖాతాలో మిగులుద్వారాను, విదేశాలలోను, దేశంలో ఋణ సేకరణద్వారాను 744 కోట్లు, పన్ను పొదుపు ఉద్యమంకింద 135 కోట్లు, ఏ ఎల్. 480 కింద కొత్తగా 230 కోట్లు, యూన్యుటీ డిపాజిట్‌ద్వారా 44 కోట్లు, ఇతరత్రా 102 కోట్లు కేటాయించడం

(మిగతా 5 వ పేజీలో)

ప్రధాని ఇందిర అమెరికా పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి మార్చి 27 వ తేదీ నుంచి నాలుగు రోజులపాటు అమెరికాలో అధికార పర్యటన జరుపుతారు.

ప్రధానమంత్రి అమెరికా పర్యటన గురించి విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడు లోకసభలో ప్రకటించారు.

తమదేశం సందర్శించవలసిందిగా అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ ఆహ్వానంపై శ్రీమతి ఇందిరా గాంధి అమెరికా వెళుతున్నారని ఆయన చెప్పారు.

12 వ చేనేత సప్తాహము
చేనేత వస్త్ర ప్రదర్శనము
27-2-66 నుంచి 6-3-66 వరకు
విజయవాడ ఆంధ్రా బ్యాంకు క్లబ్ ఆవరణలో జరుగును.
స్పెషల్ రిబేటు ప్రతి 1 రూ. పైన 10 పైసలు
1-3-66 మంగళవారం కార్యక్రమములు
రా॥ 7-00 గం॥ లకు భరతనాట్యం
J. S. R. శాస్త్రిగారి శిష్యబృందం, విజయవాడ.
8-00 గం॥ లకు కురుక్షేత్రం నాటకము
శ్రీ A. V. సుబ్బారావు & పార్టీ.

1966 మార్చి 1 మంగళవారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ నవమి
నవమి: రా॥ 2.15 మృగశిర: తె॥ 4.23
కర్హణం: మ॥ 10.27 నుంచి 12 01 వరకు

1966 మార్చి 2 బుధవారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ దశమి
దశమి: రా॥ 12.19 ఆరుద్ర: తె॥ 3.04
వర్జ్యం: మ॥ 12.53 నుంచి 2.06 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

విదేశాల సహాయం

విదేశాలనుంచి ఆర్థిక సహాయం పొందడంపై దేశంలో కొంతకాలంగా తర్జన భర్జన జరుగుతున్నది. ఇది ఎక్కువగా సిద్ధాంతపరంగా జరుగుతున్న దేకాని, వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని జరగడంలేదు.

మనం విదేశాలనుంచి పొందుతున్న సహాయం ప్రధానంగా ఋణరూపంలో వస్తున్న దేతప్ప ఉచితంగా, విరాళంగా రావడం లేదు. కడచిన మూడు ప్రణాళికలలో అభివృద్ధి కార్యక్రమాలకోసం కొన్ని వందల కోట్ల మేరకు ఋణాలు చేయడం, వాటిని వడ్డీతో సహా తీరుస్తూ వుండడం జరుగుతున్నది.

ఇతర దేశాలనుంచి ఎట్టి సహాయం అవసరంలేని స్థితిలో వుండడం ఆదర్శప్రాయమైన స్థితే. అయితే, దురదృష్టవశాత్తు మనం అట్టి స్థితిలోలేము. మన పారిశ్రామికాభివృద్ధికి కావలసిన విదేశద్రవ్య సహాయంగాని, సాంకేతికనైపుణ్యంగాని కొరవడిన పరిస్థితులలో ఋణరూపంలో సహాయం పొందడం అవసరమైంది.

అయితే, ఈ విధంగా ఇతరుల సహాయాన్ని యాచించడం మన ఆత్మ గౌరవానికి, స్వతంత్ర విధానాలకు భంగకరమని ఒక వివాదం వున్నది. మన జాగరూకతలో మనం లేకపోతే ఇటువంటి ప్రమాదం తప్పదన్నమాట నిజమే. ఈ కారణంచేతనే సైనిక కూటాలలో చేరి అగ్రరాజ్యాల ఆయుధ విరాళాన్ని పొందడానికి మనం నిరాకరించాము. ఇతర దేశాల ఆయుధ సహాయం అత్యవసరమైన సందర్భంలో కూడా దాన్ని మన స్వతంత్ర ప్రతిపత్తికి భంగంలేని షరతులపై మాత్రం స్వీకరించాము.

ఇదే విధంగా ఇతరదేశాల ఆర్థిక సహాయాన్నికూడా పొందడంలో తప్పేమీలేదు. ప్రస్తుతపు ఆహారం కొరతను భర్తీ చేయడానికి ధాన్యం దిగుమతులు తప్ప గత్యంతరం లేనట్లే, మన పారిశ్రామికాభివృద్ధికికూడా ఇతరదేశాల ఆర్థిక, సాంకేతిక సహాయం తప్పనిసరి అవుతున్నది. ప్రధాని ఇందిరాగాంధి మొన్న న్యూఢిల్లీ సభలో పేర్కొన్నట్టు ఆ సహాయాన్ని మన జాతీయ గౌరవానికి భంగం కలిగించకుండా, మన స్వాతంత్ర్యాన్ని ఏ విధంగాను కుంటుపరచకుండా వుండే షరతులపైనే సంపాదించుకోవాలి.

అయితే, ఎల్లకాలానికీ ధాన్యం దిగుమతులపై ఆధారపడి వుండడం ఎంత హానికరమో, విదేశ ఋణసహాయాలపై ఇంత భారీ ఎత్తున ఆధారపడడంకూడా హానికరమే. వీలైనంత త్వరలోనే సాధ్యమైనంత స్వల్ప పరిమితికి విదేశ సహాయాన్ని తగ్గించుకోవడం జరగాలి.

ఆత్యయిక పరిస్థితి

దేశంలో ఆత్యయిక పరిస్థితిని కొనసాగించడమా, మానడమూ అనే విషయాన్ని కూలంకషంగా పరిశీలించడం జరుగుతుందని మొన్న రాజ్యసభలో హోం మంత్రి శ్రీ నందా ప్రకటించారు. ఈ విధమైన పరిశీలన జరగవలసిన అవసరం వున్నదనడంలో సందేహం లేదు.

ఆత్యయిక పరిస్థితిని రద్దుచేయాలని, దేశరక్షణ నిబంధనలను కూడా రద్దు చేయాలని కొన్నాళ్ళుగా ప్రభుత్వంపై వొత్తిడి వస్తున్నది. ఇటీవల ఒక ప్రత్యేక సందర్భంలో రక్షణ నిబంధనలు దుర్వినియోగమైనట్టు సుప్రీం కోర్టు తీర్పు చెప్పినప్పటినుంచి ఈ విమర్శ వొత్తిడి మరింత ఎక్కువైంది.

ఇండియాపై చైనా దురాక్రమణ సందర్భంలో ఆత్యయిక పరిస్థితిని ప్రకటించడం, రక్షణ నిబంధనలక్రింద ప్రభుత్వం విస్తృతాధికారాలు స్వీకరించడం జరిగింది. ఆ తరువాత పాకిస్తాన్‌నుంచికూడా మనకు ప్రమాదం ఏర్పడింది. అందుచేత అప్పటిలో ఆత్యయిక స్థితిని కొనసాగించక తప్పనిసరిఅయింది.

ఇప్పుడు పాకిస్తాన్‌నుంచి తాత్కాలికంగానైనా ప్రమాదం తొలగిపోయి, సంబంధాలు యథాపూర్వస్థితికి రాగల అవకాశాలు కనిపిస్తున్నవి. ఇక చైనా నుంచి ప్రమాదం మనకు ఎప్పటికైనా వుండేదే. అది ఒక ఏడాదిలో, రెండేళ్ళలో, పదేళ్ళలో కూడా తొలగిపోక పోవచ్చు. అయినప్పుడు అది వున్నంతకాలం ఆత్యయిక పరిస్థితిని కొనసాగించడం వాంఛనీయమా అనే సంగతి ఆలోచించుకోవలసి వుంది. ప్రత్యక్షప్రమాదం వున్నప్పుడే ప్రకటించవలసిన ఆత్యయిక స్థితిని అనంతంగా కొనసాగించడంవల్ల మన ప్రజాస్వామ్యం కుంఠితమైపోదా అని పునర్విమర్శించుకోవలసి వుంది.

రక్షణ నిబంధనలక్రింద అధికారాలను దుర్వినియోగం చేస్తున్నట్టు ప్రతిపక్ష సభ్యులనుంచి వచ్చిన విమర్శలను దృష్టిలో పెట్టుకుని, శ్రీ నందా కొన్ని హామీ లిచ్చారు. ఆ నిబంధనలను కొన్ని పరిమిత ప్రయోజనాలకే, ముఖ్యంగా జాతీయ భద్రతకు భంగకరమైన సందర్భాలలో మాత్రమే, వినియోగిస్తామని ఆయన అన్నారు. బ్లాక్ మార్కెటింగ్, దొంగ నిల్వలు మొదలైన వాటిని అరికట్టడానికి ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింది అధికారాలతోనే వ్యవహరిస్తామనికూడా ఆయన చెప్పారు. అంతేకాక రక్షణ నిబంధనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పరిపాలకులు మాత్రమే వినియోగిస్తారని, క్రింది అధికారులకు వాటిని వినియోగించే స్వేచ్ఛ ఇవ్వబోమని ఆయన హామీ ఇచ్చారు. ఇవి కొంతవరకు సంతృప్తికరమైన హామీలే అయినప్పటికీ, జాతీయ భద్రత మినహా మిగతా సాధారణావసరాలకు సాధారణ శాసనాల అధికారాలు చాలవా, ఆత్యయిక పరిస్థితిని కొనసాగించడం ఇంకా వాంఛనీయమా అనే విషయాన్ని ప్రభుత్వం పునఃపరిశీలించడమే సముచితం.

నాగభూమి శాంతి సంఘం

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నాగభూమి శాంతిసంఘంనుంచి ఇప్పుడు రాజీనామా చేయడంలో ఆశ్చర్యంలేదు; ఇంతవరకు ఆయన ఓర్పువహించడమే ఆశ్చర్యకరం.

అజ్ఞాతవాసంలోని నాగనాయకులకు తన పట్ల విశ్వాసం పోయినదని, అందుచేత శాంతి సంఘంలో తన సభ్యత్వాన్ని కొనసాగించడం నిష్ప్రయోజనమని, కనుకనే రాజీనామా చేస్తున్నానని శ్రీ జయప్రకాశ్ ప్రకటించారు. ఆత్మగౌరవం, దేశాభిమానం కల ఏ వ్యక్తి అయినా ఇంతే చేయాలి.

నాగ విద్రోహుల వైఖరిలో ఎట్టి మార్పు రాలేదని ఇటీవల ఢిల్లీవచ్చిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో సమావేశమైన పిదప వారు చేసిన ప్రకటనలు తెలుపుతున్నాయి. నాగ, భారత జాతులు వేరని, సంపూర్ణ స్వాతంత్ర్యమే తమ లక్ష్యమని, ఏ ఒప్పందం కుదిరినా రెండు స్వతంత్రదేశాల మధ్య జరిగినట్లే జరగాలని, ఇందుకు ఢిల్లీ అంగీకరించకపోతే తాము ఇతర దేశాల సహాయంతో లక్ష్య సాధనకు యత్నిస్తామని వారు స్పష్టం చేశారు.

బహుశా వారి ఈ వైఖరిని మార్చడానికి శ్రీ జయప్రకాశ్ యత్నించడం వల్లనే ఆయనపై వారికి విశ్వాసంపోయి వుండాలి. ఈ పరిస్థితిలో శాంతి సంఘం సభ్యత్వాన్ని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా కొనసాగించడంలో కూడా ప్రయోజనం కనిపించదు. అంతేకాదు; ఇంత నిర్మొగమాటంగా విద్రోహ నాయకులు తమ వైఖరిని స్పష్టంచేసిన తరువాత కేంద్ర ప్రభుత్వం వారితో సంభాషణలు మరి ఏ విషయమై కొనసాగించ దలచుకున్నదో కూడా తెలియరావడంలేదు.

శాంతిసంఘంలో మూడవ సభ్యుడైన మైకెల్ స్కాట్ మాత్రం ఇంకా తమకృషి ఫలించగలదనే ఆశతోనే వున్నట్టున్నారు. అందుచేతనే శ్రీ జయప్రకాశ్ నారాయణ్ రాజీనామా విచారకరమని ఆయన ప్రకటించారు. పైగా ఆయన రాజీనామా పట్ల అజ్ఞాతనాగ నాయకులకూడా విచారం కలిగిందని స్కాట్ చెబుతున్నారు. భారతదేశంనుంచి విడిపోవడమే తమ లక్ష్యమని ఇప్పటికీ తాము ఉద్ఘాటిస్తున్నప్పుడు దానితో ఏకీభవించలేని ఒక ప్రముఖ భారతీయుడు తమతో సహకరిస్తాడని వారెలా భావించారో, వారి విచార ప్రకటనను స్కాట్ ఎలా విశ్వసిస్తున్నారోకూడా దుర్యహ్యం.

అణుధూళితో కలుషితమైన వాతావరణాన్ని పరిశుద్ధంచేసే సాధనాన్ని జపాన్ నుంచి వచ్చిన ఒక ప్రతినిధివర్గం ప్రధాని ఇందిరా గాంధికి బహూకరించినప్పటి చిత్రం

పంచాయతీ రాజ్యంలో

బి. డి. ఓ. ల అవసరం వున్నదా?

సమాజాభివృద్ధి కార్యక్రమాల సాధనలో భాగంగా పంచాయతీ రాజ్యాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. పంచాయతీ రాజ్యం అమలులోకి రాకపూర్వం బ్లాకింగ్, సమాజాభివృద్ధి కార్యక్రమాల అమలు బాధ్యత బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌దే. అందువల్ల, పంచాయితీ రాజ్యం తమ అధికారాలను కుంచిస్తుందన్న అభిప్రాయంతో చాలామంది బి. డి. ఓ. లు పంచాయితీరాజ్యాన్ని వ్యతిరేకించారని చెప్పాలి.

బ్లాకు సిబ్బందికీ, అవధికారులకు మధ్య అవసరమైన సయోధ్యలేకపోయినందున చాలాచోట్ల ఈ కార్యక్రమం విఫలమైనదని చెప్పాలి. పంచాయతీ రాజ్యంలో ఈ పరిస్థితి మరింత అధ్వాన్నమైనది. బ్లాకు అధ్యక్షునికీ, బి. డి. ఓ. కు మధ్య వుండవలసిన సంబంధాలు పంచాయతీ రాజ్యంలో ప్రధానమైనవి. గ్రామీణ ప్రజలకు సేవ చేయాలనే దృష్టిగల సిబ్బంది ఎక్కువగా లభించనందుని మొదట్లో రెవిన్యూ, తదితర శాఖలనుంచి బి. డి. ఓ లను నియమించడం జరిగింది. మారిన పరిస్థితులకు అనుగుణంగా వారికి శిక్షణ నివ్వడం సాధ్యమని భావించబడింది. అయితే, చాలామంది బి. డి ఓ లు తమ పూర్వపు దృష్టిని మార్చుకోలేకపోయారు.

బి. డి. ఓ విధులను, అధికారాలను వరిశీలిద్దాము. ఆయా బ్లాకులలో అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరచడం వీరి విధి. సమితి అధ్యక్షునితోను, ఇతర సభ్యులతోను సహకరిస్తూ, తన కింది అధికారులకు నాయకత్వం వహించాలి. అతడు పంచాయతీ సమితికి కార్యదర్శి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కూడా.

కాగా, ఆవరణలో వీరిలో చాలామంది అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనడం తక్కువేనని చెప్పాలి. వారి వేషభాషలు వగైరా పట్టణవాసులకే సన్నిహితంగా వుంటాయిగాని, గ్రామీణ ప్రజలకు కాదు. ఎక్కువగా బ్లాకు ప్రధాన కార్యాలయంలోనే వుంటూ వుండడంవల్ల వారికి మారుమూల గ్రామాలలో వుండే ప్రజలతో సన్నిహిత్వం వుండదు. స్థానిక సమస్యలు, అవసరాలకు సంబంధించినంతవరకు వారు వెలవలివారుగానే వ్యవహరిస్తారు.

అధికారుల, అనధికారుల సంబంధాలు

కాగా, బ్లాకు వ్యవస్థలో అధికారుల, అనధికారుల మధ్య గల సంబంధాలను గురించి చర్చించుదాము. సమితి అధ్యక్షుడు, సభ్యులు విధానాలను, కార్యక్రమాలను నిర్ణయిస్తారు. వాటిని బి.డి ఓ, ఆయన సిబ్బంది అమలువరచాలి. అయితే, అధ్యక్షుని అధికారాలకు బి. డి. ఓ. అధికారాలకు మధ్య హద్దు లేనందువల్ల ఒక్కొక్కప్పుడు అధ్యక్షుడు వైనందిన పరిపాలనా వ్యవహారాలలో జోక్యం కల్పించు కొనడం కొన్ని చోట్ల జరిగింది. ఇప్పటి బ్లాకు వ్యవస్థలో సమితి అధ్యక్షుడు, బి. డి. ఓ. లకు ఇంచుమించు సమానధికారాలే కలవు. విస్తరణాధికారులుబి.డి.ఓ.కంట్రోలులోనే వున్నప్పటికీ, సమితికో నిమిత్తంలేకుండా వారిపై అతడు క్రమశిక్షణ చర్యలను తీసుకోలేడు. ఇంతేకాక, బి. డి. ఓ.కు చెంది "కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్"నుకూడా సమితి అధ్యక్షుడే వ్రాస్తాడు. అధ్యక్షునికి గల ఈ అధికారంవల్ల బి.డి ఓ. అతని చేతిలోనే వుండవలసివస్తుంది. ఈ విధంగా బి.డి ఓ. పరిస్థితి ఒక విధంగా అనిశ్చితంగా వున్నది.

ఒక్కొక్కప్పుడు సమితి అధ్యక్షుని నుంచి, బి. డి. ఓ నుంచి కింది సిబ్బందికి పరస్పర విరుద్ధమైన ఆదేశాలు వెళ్ళడం కద్దు. పార్టీరాజకీయాలకు అతీతంగా వ్యవహరించడం బి. డి. ఓ.కు అసాధ్యమైన పని. ఎన్నికలలో కూడా బి డి ఓ.లు ప్రధాన పాత్రవహించిన సందర్భాలు లేకపోలేదు. విస్తరణాధికారులకంటె బి.డి.ఓ. సాంకేతికాధికారి కాకపోవడంవల్ల ఆయన అధికారాలను ఒక్కొక్కప్పుడు సమితి అధ్యక్షుడే వహించడం కద్దు.

ఇద్దరు వుండాలా?

కాగా సమితికి అధ్యక్షుడు. బి. డి. ఓ. ఇద్దరు వుండాలా? అన్న సందేహం వస్తుంది. సమాజాభివృద్ధి కార్యక్రమాన్ని అమలుపరచే బాధ్యతను సమితి అధ్యక్షునికి, సభ్యులకు అప్పగించినప్పుడు బి. డి. ఓ అవసరమే కాగలదు.

సమితి సభ్యులను ఉప సంఘాలుగా విభజించి, వారికి ఆయా విధులను అప్పగించాలి. అందుకు సంబంధించిన విస్తరణాధికారులను ఆ ఉపసంఘంలో నియమించాలి. సమితి అధ్యక్షుడు పరిపాలకుడుగాను, సమన్వయకర్తగాను, పర్యవేక్షకుడుగాను వ్యవహరించవచ్చు. రాష్ట్ర పరిపాలనా వ్యవస్థలో కార్య నిర్వహణాధికారాలను, శాసన నిర్మాణాధికారాలను వేరు చేయడానికి, బ్లాకు స్థాయిలో వాటిని వేరు చేయడానికి చాలా వ్యత్యాసం వున్నది.

ఈ సిద్ధాంతాన్నే మనం బ్లాకు స్థాయిలో కూడా బలపరిస్తే సమాజాభివృద్ధి కార్యక్రమం కూడా ప్రభుత్వ కార్యక్రమమేనని, ప్రజలది కాదని మనం అంగీకరించినట్టే.

ఈ విధంగా అధికారాల విభజన జరిగితే ప్రభుత్వం ప్రజలకు నిజంగా అధికారం అప్పగించాలన్న వుద్దేశ్యంలో లేదని అర్థమవుతుంది. ప్రజలు పార్లమెంటుకు, అసెంబ్లీకి తమ ప్రతినిధులను ఎన్నుకొనగల సమర్థులని భావించినప్పుడు కేవలం కొన్ని లక్షల రూపాయలు మాత్రమే ఖర్చుకాగల సమాజాభివృద్ధి కార్యక్రమాల అమలు బాధ్యతను వారికెందుకు అప్పగించకూడదు? ప్రజలు పార్లగ్నప్పుడే సమాజాభివృద్ధి కార్యక్రమం సఫలం కాగలదు.

చాలామంది గ్రామీణప్రజలు ఇప్పటికీ బి. డి. ఓ. ను ప్రభుత్వం ఏతెంటుగానే పరిగణిస్తున్నారు. అతడిని మిత్రుడుగా, మార్గదర్శకుడుగా, నాయకుడుగా వారు భావించడంలేదు.

కాబట్టి, సమాజాభివృద్ధికి సంబంధించిన విధానాల నిర్ణయాధికారాన్ని, వాటి అమలు బాధ్యతను ప్రజలచేతులో పెట్టినప్పుడే పంచాయతీ రాజ్యానికి సంబంధించిన చాలా సమస్యలు పరిష్కారం కాగలవు.

("యోజన" సౌజన్యంతో)

అండమాన్ దీవులు

భారతదేశంలో అంతర్భాగమైన అండమాన్, నికోబార్ దీవులపై ఇండోనీసియాలోని కొన్ని వర్గాలు ఇటీవల రేపిన చిత్రమైన ప్రచారాన్ని ఢిల్లీలోని అధికార వర్గాలు అసత్యమంటూ త్రోసిపుచ్చాయి.

హిందూమహాసముద్రం (బంగాళాఖాతం)లోని ఈ దీవులపై తనకు అధికారమున్నట్టు ఇండోనీసియా ప్రచారం చేస్తున్నట్టు జకార్తా నుంచి వస్తున్న వార్తలు వెల్లడిస్తున్నాయి. ఈ విషయమై 1965 మార్చిలోనే ప్రారంభమైందని, కొన్ని ఇండోనీసియా పత్రికలు, రాజకీయవర్గాలు ఈ విషయమై భారత ప్రభుత్వాన్ని కదపవలసిందిగా ఇండోనీసియా ప్రభుత్వాన్నికోరాయన్న వార్తలలో అసత్యమేమీ లేదని తెలుస్తున్నది.

గత జులై మాసంలో భూగోళ శాస్త్ర సర్వేలను జరిపిన ప్రభుత్వశాఖ,అండమాన్, నికోబార్‌లపై ఇండోనీసియాకు హక్కు ఉందని తమ పరిశీలనలు ఋజువుచేశాయని ప్రకటించింది.

ఈ విషయప్రచారం విషయం ఏమైనా ఇండోనీసియా హిందూ మహాసముద్రంలో ఏవేవో అల్లరులు జరపడానికి నిశ్చయించినదనడంలో సందేహంలేదని, ఇది కేవలం అల్లరులు కాదని, వాటి వెనుక కుటిలమైన వున్నగద ఉందని, ఇండియన్ (హిందూ మహాసముద్రాన్ని) ఓషన్‌ను ఇండోనీసియా సముద్రమని పునఃనామకరణం చేయడానికి వారు రెండుసంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నారని, ఈ విషయాన్ని భారత ప్రభుత్వానికి తెలపడం, శ్రీప్రదమయిన అసమ్మతిని పొందడంజరిగిందని ఢిల్లీ అధికారవర్గాలు వెల్లడించాయి.

అండమాన్, నికోబార్ దీవులపై ఇండోనీసియా కన్నువడిన సంగతి భారత ప్రభుత్వానికి తెలుసునని. అయితే ప్రభుత్వం ఇండోనీసియా జరపుతున్న కుట్రను మొగ్గలోనే పరిశీలిస్తూ ఏమీతెలియనట్టు నటిస్తున్నదని విశ్వసనీయమైన వర్గాలు తెలుపుతున్నాయి. ఈమధ్యే అండమాన్, నికోబార్ దీవుల పరిసరాలలో గుర్తుతెలియని విచిత్రమయిన నౌకల గమనం పసిగట్టబడింది, వీటివెనుక చైనా లేక ఇండోనీసియా వుండివుండాలని భావించబడుతున్నది. (యు.పి. ఎస్.)

శ్రీ టి. టి. కె. పై ఆరోపణలు

దర్యాప్తు జరుపబోమని లోకసభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28— కేంద్ర మాజీ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరపడం జరుగబోదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు లోకసభలో స్పష్టంచేశారు.

శ్రీ కృష్ణమాచారిపై ఆరోపణలు గల మెమొరాండాన్ని కొంతమంది ప్రతిపక్ష సభ్యులు రాష్ట్రపతికి సమర్పించిన విషయమై పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలపై సమాధానమిస్తూ శ్రీ టి. టి. కె. పై వచ్చిన ఆరోపణల గురించి దర్యాప్తు జరిపించబోమని స్వర్గీయ ప్రధాని శాస్త్రి స్పష్టంగా ప్రకటించారని, తన (శ్రీ శాస్త్రి) అభిప్రాయాన్ని దృఢపరచుకోవడానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో ఈ విషయమై సంప్రతించాలని ఆయన భావించారని తెలిపారు.

తనపై వచ్చిన ఆరోపణలను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పరిశీలనకు నివేదించాలని స్వర్గీయ ప్రధాని సంకల్పించడం పొరపాటని శ్రీ టి. టి. కె. అభిప్రాయపడినందువల్లనే తన పదవికి రాజీనామా చేశారని అందుచేత ఇరవై దర్యాప్తు జరుపవలసిన అగత్యంలేదని ప్రధానమంత్రి వివరించారు.

శ్రీ టి. టి. కె. పై వచ్చిన ఆరోపణల గురించి దర్యాప్తుజరపడానికి పార్లమెంటరీ కమిటీని నియమించాలని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ హిరేన్‌ముఖర్జీ చేసిన సూచనను ప్రధానమంత్రి తిరస్కరించారు.

కేరళ ప్రదేశ్ జనసంఘం తన కుటుంబ నాయకత్వంనుంచి అందిన ఆదేశాలననుసరించి పార్లమెంట్ ముందు నిరసన ప్రదర్శనను జరిపే ప్రయత్నాన్ని విరమించడానికి నిశ్చయించినట్టు కాలికట్ వార్త.

ఆరోగ్యశాఖ ఉద్యోగాలకు విద్యార్హత పెంపుదల

ప్రభుత్వ ప్రతిపాదన ఉద్యోగుల తొలగింపుకు దారితీయగలదని రాష్ట్ర సంఘం ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) రాజమండ్రి, ఫిబ్రవరి 28—

ప్రజారోగ్య శాఖలోని ఉద్యోగాలకు విద్యార్హతలను పెంచాలన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన పెక్కుమంది ఉద్యోగుల తొలగింపుకు దారితీయగలదని నిన్న ఇక్కడ విక్రమ్ హాలులో జరిగిన రాష్ట్ర సంఘం సమావేశం ఆందోళనను వ్యక్తపరచింది.

సర్వేలెన్స్ ఇన్‌స్పెక్టర్లు, లాబొరేటరీ టెక్నీషియన్లు మున్నగు కొన్ని ఉద్యోగాలకు అదనపు విద్యార్హతలను ప్రభుత్వం కొత్తగా నిర్ణయించడం వల్ల సంఘం సమావేశం ఆందోళన వ్యక్తంచేసింది. ఈ విధంగా విద్యార్హతలను నిర్ణయించడం వల్ల ప్రస్తుతం ఉన్న ఉద్యోగులలో కొంతమందిని తొలగించవలసి వస్తుందని, ఈ విధమయిన అదనపు అర్హతల విధింపును ప్రభుత్వం రద్దు చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

పెక్కుమందిని గత 1960 సంవత్సరంలో సర్వేలెన్స్ ఇన్‌స్పెక్టర్లుగా నియామకం చేయడం జరిగిందని, తదనంతర విద్యార్హతలేదన్న ప్రాతిపదికపై వారిని దిగువ తరగతికి తగ్గించడం కూడా సమంజసమయినదికాదని విజ్ఞప్తి చేశారు.

కనుక సర్వేలెన్స్ ఇన్‌స్పెక్టర్ల రిక్రూట్‌మెంట్ నియమాలను ఉపసంహరించుకోవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ సమావేశంలో తీర్మానించారు.

హెల్త్ ఇన్‌స్పెక్టర్లు పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షకు హాజరవడానికి వీలుగా తగిన సౌకర్యాలను కలుగజేయాలని విజ్ఞప్తి చేశారు.

బొబ్బిలి యూనిట్‌లో పనిచేస్తున్న లాబొరేటరీ సిబ్బందికి గత 1960 సంవత్సరం నుంచి ఇంక్రిమెంట్లు ఇవ్వడం లేదని, వీరికి వెంటనే ఇంక్రిమెంట్లను చెల్లించేవిధంగా సత్వరచర్యలుతీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రశాసన సభ్యుడు శ్రీ బాటా శ్రీరామమూర్తి సభలో ప్రసంగిస్తూ ప్రజారోగ్య శాఖలలో పనిచేసే ఉద్యోగులలో చాలామందిని రిట్రెంచ్ చేస్తారన్న వార్తలు ఉద్యోగులకు ఆందోళన కలిగిస్తున్నాయని, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఒక ప్రకటన చేయవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం సమావేశానికి అధ్యక్షత వహించారు. సహాయ కార్యదర్శి శ్రీ బి. జె. రావు సభికులకు స్వాగతం చెప్పారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ యోగ్యతల ప్రాతిపదికలపై ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలేదని, ఉద్యోగులు తమ కోర్కెల విషయమై గట్టి నిర్ణయంతో వుండవలసిందిగా ఆయన కోరారు. కొన్ని ఆరోగ్య పథకాల అమలు విషయమై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య సామరస్యం కుదరకపోవడంవల్ల అడిలోనే ఆపివేయవలసి వస్తుందని అన్నారు. ఉద్యోగులకు తగు న్యాయం చేకూర్చవలసిందిగా ఎడ్మినిస్ట్రేటివ్ సర్వీసుల సంస్కరణల అమలుకై విపారసు చేయడం జరిగిందని శ్రీ విశ్వనాథం అన్నారు.

బొంబాయిలో జౌళికార్మికుల సమ్మె

అరవై మిల్లులమట్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు

బొంబాయి, ఫిబ్రవరి 28 — నగరంలోని అరవై మిల్లులలో నేటి ఉదయం మొదటి షిఫ్టులో కార్మికుల నిరవధికమైన సమ్మె ప్రారంభమైంది. తగినంత సంఖ్యలో పోలీసులు ఆ మిల్లుల గేట్లను, మార్గాలను కాపలా కాస్తున్నారు.

కమ్యూనిస్టుల ఆధ్వర్యాన బొంబాయి గిర్నికాంగార్ యూనియన్ ప్రోత్సాహంతో ఈ సమ్మె జరుగుతున్నది. 1964 వ సంవత్సరపుబోనస్‌ను వెంటనేచెల్లించాలని, మూతపడ్డమిల్లులను ప్రభుత్వంస్వాధీనం చేసుకోవాలని, వేతనాల తగ్గింపు కోటాను యజమానులు ఉపసంహరించుకోవాలని వారు కోరుతున్నారు.

నేటి ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన మొదటి షిఫ్టులో ఒక లక్ష మంది పైగా కార్మికులు పనిచేయవలసివున్నది.

మూడు చోట్ల రాళ్ళువిసరడంవంటి కొన్ని స్వల్పమైన సంఘటనలు జరగడంతప్ప మొత్తంమీద సమ్మె పరిస్థితి శాంతియుతంగానే వున్నదని పోలీసులు తెలియజేశారు.

బెల్లంపల్లి దుర్ఘటనపై త్వరలో ప్రకటన

శాసనసభలో ఆరోగ్య మంత్రి వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 28— బెల్లంపల్లిలో టీకాల కారణంగా నలుగురు పిల్లలు మరణించిన దుర్ఘటనపై ఒకటి రెండు రోజులలో ప్రకటన చేయగలనని శాసనసభలో ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ వై. భవానీప్రసాద్ నేడు చెప్పారు.

ఈ విషయాన్ని శ్రీ వి. శ్రీకృష్ణ ప్రస్తావించారు. దుర్ఘటన జరిగినప్పుడు తాను వేంటనే కోరా నన్నారు.

జనవాక్యం

ఏలూరులో ట్రాఫిక్ సమస్యలు

ఏలూరు శనివారపుపేట గేట్‌వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణంకోసం ఇటీవల విజయవాడ-కలకత్తాపేట నుంచి పట్టణంలోకి వచ్చే, పోయే లారీలు, బస్‌లు, కార్లు మార్గం టి. ఎస్. టి. రోడ్ నుంచి వర్తేదార, ఆశోకనగర్, అమీనాపేట మీదుగా మార్చారు. నిత్యా వందలాది బస్‌లు, లారీలు తిరిగేంత బలంగా కొత్త రోడ్లు నిర్మించలేదు. కాగా, ముందుగా వీటికి అవసరమైన మరమ్మతులు ఏ మాత్రం జరుగలేదు. బ్రాడ్ ప్రారంభమైన తర్వాతనే అక్కడక్కడ "పాచ్" వర్కులు చేస్తున్నారు. అసలు మొదటిరోజు ట్రాఫిక్‌కే ఈ రోడ్లు బాగా దెబ్బతిన్నాయి.

అమీనాపేట, ఆశోకనగర్‌లో ఈ ట్రాఫిక్ రోడ్లు కంకర బయటపడి పూర్తిగా దెబ్బతిన్నాయి. అంతేకాక ఎదతెగని ఈ ట్రాఫిక్ వల్ల రేగే దుమ్ముధూళితో ఈ పేటలు పూర్తిగా నిండిపోతున్నాయి. బస్ వెడుతుంటే అది కనిపించనంత దట్టంగా వెనక వందలకొలది గజాలదూరం దుమ్మురేగుతున్నది.

బలమైన రోడ్లు, సరయిన రూట్ లేకుండా వచ్చే పోయే ట్రాఫిక్ అంతా ఈ రోడ్లకే అదికారులు ఎందుకు హర్వారో దురూహ్యం. కాలేజి వెనుకగా, జూటుమిల్ వద్ద జి. ఎన్. టి. రోడ్‌తో కలిసేవిధంగా ఒక రూట్‌ను, ఇప్పుడున్న విధంగా మరొక రూట్‌ను ఏర్పరచి వన్‌వే ట్రాఫిక్ ఏర్పాటు చేసి వుంటే బాగుండేది. దీనివల్ల జనసమర్థంగా ఉండే వర్తేదార, వెంట్రావుపేట వంటి చోట్ల ట్రాఫిక్ ఎద్దడివగ్గేది. ఇప్పుడున్న ఎద్దడివల్ల ఈ ప్రాంతాలలో ప్రమాదాలు, ప్రాణాపాయాలు జరగగల అవకాశాలున్నాయి. ఉదాహరణకు సుబ్బమ్మదేవి హైస్కూల్‌వద్ద ఒక చిన్నవంతెన గోడ గ్రుద్దివేయబడింది.

జి. ఎన్. టి. రోడ్‌పై ట్రాఫిక్ బంద్ చేయడంతో కాస్త, సైకిళ్ళు, రిక్షాలు అందుబాటులో ఉన్న కొన్ని ఇతర సందులలోంచి వెడుతున్నాయి. దీనివల్ల కొన్ని రోడ్లలో ట్రాఫిక్ దిగ్భ్రాంతి కలిగించే విధంగా పెరిగింది. దీనికి తగినట్టుగా పోలీస్ బందోబస్తు హెచ్చించలేదు. ట్రాఫిక్ మరల్చబడిన కీలకస్థానాలలో సయితం కొలరోజున తప్ప ట్రాఫిక్ కానిస్టేబుల్స్‌ను నిలపలేదు. లారీలు, బస్సులు యధేచ్ఛగా నడుస్తున్నాయి. జనసమర్థమైన రోడ్లకు ట్రాఫిక్ మరల్చవలసివచ్చినప్పుడు స్పీడ్‌కంట్రోల్ విషయమై బద్ధితమైన ఏర్పాట్లు జరిగివుండవలసింది. ఇప్పటైనా తక్షణం అట్టిచర్యలు తీసుకొనడం అత్యవసరం.

అంతేకాక పట్టణవీధుల్లో ఎక్కువ సరిగా వెలగడంలేదు. చివ్వ చీకటి రోజులలో కూడా ట్రాఫిక్ బాగా ఉండేరోడ్లపై లైట్లు అయినా వెలిగేట్టు చూడడం మంచిది. ఓవర్ బ్రిడ్జి పూర్తి అయేసరికి రెండు లేక మూడు సంవత్సరాలు పడుతుంది. ఈ ట్రాఫిక్‌వత్తిడి అంతవరకు ఇలా ఉండేది. కనుక, తక్ష

కొత్త ఏజంట్లు

ది 1 3 1966 నుంచి ఈ దిగువ ఉదహరించినవారు "ఆంధ్రజ్యోతి" దిన పత్రికను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజంట్లుగా నియమితులైనారు.

పి. రామకృష్ణారెడ్డి
ఊటలంగ — తూర్పుగోదావరి జిల్లా

కె. వి. సుబ్రహ్మణ్యం
పేరుగుపాళ్ళ — గుంటూరు జిల్లా

సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రజ్యోతి"

వర్గీకృత ప్రకటనలు

కోర్టు నోటీసు

మ. గా. శ్రీ కాశీహస్తి డిస్ట్రిక్టు మున్సిఫ్ కోర్టువారి సమక్షమునకు —

O. P. 1 of 1966

Between

1) పై. కమలమ్మ, 2) మైనరు సుశీలమ్మ, 3) మైనరు లలితమ్మ, 4) మైనరు చెంచులక్ష్మి, 5) మైనరు వరంధామరెడ్డి 2 to 5 మైనర్లకు గార్డియన్ తల్లి పై. కమలమ్మ మనువుదార్లు,

నోటీసు

సదరు నెంబరులో 1వ మనువుదారు పురుషుడున్ను 2 to 5 మనువుదార్ల తండ్రిన్ను అయిన సత్యనేడు తాలూకా, సంతవేలూరు గ్రామంలో చనిపోయిన యెందోడు శ్రీనివాసులెడ్డి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మదరాసు అకౌంటు నెంబరు 14330లో డిపాజిట్ చేసియుండు రూ 2790 04 న. పై. రూపాయలున్ను వాటిను తీయుటకుగాను, సెక్షన్ 372 Of the ఇండియన్ సక్సెషన్ ఆక్టు 39 of 25 పేరుకు వారసు సర్టిఫికేటు పొందవలయునని పై మనువుదారు చేసినదాన్ని నోటీసుకుగాను 15-3-1966 తేదీన ఎదుటవచ్చి యున్నది ఆక్షేపణ చెప్పేవారుంటే పై వాయిదా దినం కోర్టులకు వచ్చి ఆక్షేపణ దాఖలు చేసికొనవచ్చును. లేనంటే ఎక్కువసార్లుగా తీర్మానించబడినే సంగతి యుండుమూలముగా తెలియచేయడమైనది కాళహస్తి, నారాయణస్వామినాయుడు 22-2-66 మనువుదార్ల అడ్వకేటు.

కోర్టు నోటీసు

మా. గౌ. శ్రీ కాశీహస్తి డిస్ట్రిక్టు మున్సిఫ్ కోర్టువారి సమక్షమునకు —

O. P. of 1966

Between

1) పై కమలమ్మ 2) మైనరు సుశీలమ్మ 3) మైనరు లలితమ్మ 4) మైనరు చెంచులక్ష్మి 5) మైనరు వరంధామరెడ్డి 2 to 5 మైనర్లకు గార్డియన్ తల్లి పై. కమలమ్మ మనువుదార్లు,

నోటీసు

సదరు నెంబరులో 1వ మనువుదారు పురుషుడున్ను 2 to 5 మనువుదార్ల తండ్రిన్ను అయిన సత్యనేడు తాలూకా, సంతవేలూరు గ్రామంలో చనిపోయిన యెందోడు శ్రీనివాసులెడ్డి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మదరాసు అకౌంటు నెంబరు 14330లో డిపాజిట్ చేసియుండు రూ 2790 04 న. పై. రూపాయలున్ను వాటిను తీయుటకుగాను, సెక్షన్ 372 Of the ఇండియన్ సక్సెషన్ ఆక్టు 39 of 25 పేరుకు వారసు సర్టిఫికేటు పొందవలయునని పై మనువుదారు చేసినదాన్ని నోటీసుకుగాను 15-3-1966 తేదీన ఎదుటవచ్చి యున్నది ఆక్షేపణ చెప్పేవారుంటే పై వాయిదా దినం కోర్టులకు వచ్చి ఆక్షేపణ దాఖలు చేసికొనవచ్చును. లేనంటే ఎక్కువసార్లుగా తీర్మానించబడినే సంగతి యుండుమూలముగా తెలియచేయడమైనది కాళహస్తి, నారాయణస్వామినాయుడు 22-2-66 మనువుదార్ల అడ్వకేటు.

కోర్టు నోటీసు

బూర్గంపహాడ్ పంచాయితీ సమితి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరే తమ కార్యాలయమునకు 10-3-66 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల లోపుగా అమ్మంటల్లా, బూర్గంపహాడ్ పంచాయితీ [illegible] కార్యాలయ భవనపు నిర్మాణమునకు సిద్ధపరచబడిన కోరబడుచున్నవి. అదేరోజు సాయంత్రం 4 గంటలకు తెరవబడును.

టెండర్లను పంపగోరువారు పై చిరునామాకు దరఖాస్తుచేసి టెండర్ నోటీసు నిబంధనలు, షెడ్యూల్స్ మరియు స్పెసిఫికేషన్ మొదలగునవి, పేస్ టాక్స్‌తో సహా ప్రతి సెట్‌కు రు. 10-20 పైసలు చెల్లించవలెను. రూ పైకం ఎట్టి పరిస్థితులలో [illegible] వాపసు ఇవ్వబడదు.

టెండర్లు యిచ్చిన వెంటనే చేయబడిన నిర్ణీత టెండరు ఫారంలోనే టెండర్లు కవరుపై 'టెండరు' అనే పదముతో నీలుపేసి పంపవలెను.

ముందట చెల్లించవలసిన రు. 1150 లను బూర్గంపహాడ్ బ్లాక్ ట్రెజరీలో, పంచాయితీ సమితి ఫండ్ [illegible] లోకల్ డిపాజిట్స్ ఫండ్ [illegible] ఇతర ఫండ్స్ III (b) పంచాయితీలో [illegible] చలానా తీసుకొని [illegible] చూపవలెను.

ఏ టెండరు కూడ కారణము చూపకనే ఏ టెండర్లు [illegible] కలిగి అన్ని టెండర్లను తిరస్కరించు అధికారము బూర్గంపహాడ్ పంచాయితీకలదు.

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్,
తేది 24-2-66, బూర్గంపహాడ్.

ఘనాలో కొత్త ప్రభుత్వం నూతన శాసనాలు

24 వ తేదీనుంచి అమలులోకి వచ్చినట్టు విమోచన మండలి ప్రకటన

ఎన్‌క్రుమా రహస్యంగా స్వదేశంలో ప్రవేశించే అవకాశంకలదని వార్త

అక్రా, ఫిబ్రవరి 28—

ఘనా జాతీయ విమోచనమండలి తాను చేసిన తీర్కీలు, చట్టాలను అధికారయుతం చేస్తూ నేడిక్కడ ప్రకటన జారీ చేసింది.

ఈ తీర్కీలు, చట్టాలు ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా ప్రభుత్వాన్ని కూలద్రోసిన ఫిబ్రవరి 24వ తేదీ నుంచి అమలులోకి వచ్చినట్టు ప్రకటనలో తెలియజేశారు.

పూర్వం నుంచి వచ్చిన చట్టాలలో గిల్టీ న్యాయమూర్తులు, సివిల్ ఉద్యోగులు తమ పదవులలోనే వుండవచ్చునని, విమోచనమండలి రద్దుచేసిన చట్టాలు మినహా, పాత ప్రభుత్వంలో అమలులో వున్ను అన్ని చట్టాలు శాసనాలు ఇప్పుడు కూడా అమలులో వుండగలవని తెలియజేశారు.

జాతీయ విమోచనమండలి అధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ జె. ఎ. అంకరా నేడు రేడియో మధ్యేతంచి వేడియోలో ప్రసంగిస్తారు.

అక్రాలో మామూలు పరిస్థితి

దేశంలో కొత్త రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టి పౌరపరిపాలనా వ్యవస్థకు అధికారాన్ని అప్పగించుటకు వీలుగలదని విమోచనమండలి ప్రకటించిన తర్వాత రాజధాని అక్రానగరంలో తిరిగి మామూలు పరిస్థితి నెలకొన్నది.

కొత్త రాజ్యాంగం ప్రకారం అధికారం ఒకే వ్యక్తిచేతిలో పూర్తిగా పుంజరం జరగదని విమోచనమండలి అధ్యక్షుడు మొన్న ఇక్కడ ప్రకటించారు.

డాక్టర్ ఎన్‌క్రుమా సహచరులకోసం, ఆటోమాటిక్ ఆయుధాలు కలిగివున్ను సైనికదళాలు నగరంలోని చెక్కు ప్రాంతాలను గాలిస్తున్నవి.

పీకింగ్ నుంచి ఎన్‌క్రుమా ప్రయాణాన్నాహాలను గురించి ఎట్టి సమాచారం తెలియలేదు అయిన పీకింగ్ విమానాశ్రయం నుంచిగాక చైనాలోని మరొక విమానాశ్రయం నుంచి విమానంగా పరిహస్తులుదాచి పై ప్రచారాలు జరిపించబడుతున్నవి.

ఆఫ్రికా ప్రజలపై సామ్రాజ్యవాదుల కుట్ర

కయిరో, ఫిబ్రవరి 28—ఘనాలో జరిగిన తిరుగుబాటును, ఐక్య అరబ్ రిపబ్లిక్‌లోని అధికార రాజకీయ పార్టీ అయిన అరబ్ సోషలిస్ట్ యూనియన్ ఖండిస్తూ మొత్తం ఆఫ్రికాఖండంలోని ప్రజలకు వ్యతిరేకంగా సామ్రాజ్యవాదులు కుట్రపన్నిన ఫలితమే ఘనాలో తమగుబాటుకు కారణమని పేర్కొన్నది.

వీరోచిత ఆఫ్రికన్ ప్రజల స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖపాత్ర వహించినవారిలో డాక్టర్ క్వామే ఎన్‌క్రుమా ఒకరని ఈ పార్టీ తన ప్రకటనలో అభివర్ణించింది

ఘనా నుంచి 13 మంది చైనీస్ నిపుణుల బహిష్కరణ

ఘనాలో అధికారాన్ని హస్తగతం చేసుకున్న కొత్త ప్రభుత్వం బహిష్కరించిన 13 మంది చైనీస్ నిపుణులు నిన్న అక్రా నుంచి కయిరోకు చేరుకున్నారు. వీరిలో ముగ్గురు సైనిక సలహాదారులు.

అక్రాకు 16 వైళ్ళ దూరంలోని విన్నెబాలో హార్డ్‌వేర్ పరిశ్రమ, విద్యుత్ అధ్యయనానికి ఎన్‌క్రుమా స్థాపించిన విద్యా, పరిశోధన సంస్థను క్రొత్త ప్రభుత్వం మూసివేసినట్టు వార్తలు వచ్చాయి.

ఘనాలో కుట్రకు బ్రిటన్ కారణమని గినీ ఖండన

డకార్, ఫిబ్రవరి 28 — ఘనాలో జరిగిన కుట్రకు బ్రిటన్ తోడ్పడిందని గినీ ప్రెసిడెంట్ సెకౌటురే విన్న నొక్కివక్కాణించి ఖండించారు.

అతిత్వరలోనే కుట్రకు బాధ్యులైన సరస్థులకు అనరులనుండక తప్పదన్నారు

ఎన్‌క్రుమా రక్షణకు రహస్య సైనిక దళం

లండన్, ఫిబ్రవరి 28 — డాక్టర్ ఎన్‌క్రుమా రక్షణకు వెయ్యిమందిగల పటిష్టమయిన సైనికదళం అక్రా నగరం సమీపంలో రహస్యంగా కలదని, ఈ సైనిక దళం సహాయంతో ఎన్‌క్రుమా ఏదో విధంగా అక్రాలో ప్రవేశించడానికి ప్రయత్నించగలదని నిన్న ఇక్కడకు చేరిన ఘనా ప్రవాస రాజకీయ నాయకులు తెలియజేశారు

ఈ వెయ్యిమంది సైనికదళంలో రవ్వన్లు, పైలీయులు కలరని. మొత్తం ఘనా సైన్యానికి వున్న ఆయుధాలు కంటే ఎక్కువ ఆయుధాలు వీరివద్ద కలవని పేర్కొన్నారు.

ఘనా మాజీ విదేశాంగమంత్రి శ్రీ అలెక్స్ క్వాయినియన్ నాకే నిన్న ఢిల్లీ మీదుగా అడిస్ అబాబాకు వెళ్ళారు.

మద్రాసు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ కోయంబత్తూరుకు సుమారు యాభైమైళ్ళదూరంలో వున్న వెంకట్రామన్ నాగర్ వద్ద కుండా హైడ్రోఎలక్ట్రిక్ స్కీము కింద కొత్తగా నిర్మించిన అయిదవ విద్యుచ్ఛక్తి కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు.

అడిస్ అబాబాకు ఎన్‌క్రుమా విదేశాంగ మంత్రి ప్రయాణం

హాంకాంగ్, ఫిబ్రవరి 28— డాక్టర్ క్వామే ఎన్‌క్రుమా విదేశాంగమంత్రి నిన్న ఇక్కడ నుంచి అడిస్ అబాబా బయలుదేరారు. అఖిల ఆఫ్రికా సమావేశంలో ఆయన పదవీచ్యుతుడైన ప్రెసిడెంట్ కేసును వాదించుతారు.

ఆలెక్స్ క్వైనన్ సాకి ఎన్‌క్రుమా వెంట వియత్నాం శాంతి సంభాషణలకు బయలుదేరారు. గత గురువారం అక్రాలో జరిగిన సైనిక తిరుగుబాటు అనంతరం ఆ పర్యటనను రద్దుచేసుకొని రైలులో ముగ్గురు అనుచరులతో హాంకాంగ్ వచ్చారు.

వారు లక్కడినుంచి ఫ్రాంక్‌ఫర్ట్ వెళ్ళే విమానం ఎక్కారు. అక్కడినుంచి ఆయన ఇథియోపియా రాజధానికి మరో విమానంలో ఎక్కి వెడతారు.

డాక్టర్ ఎన్‌క్రుమా చైనాలో వున్నారని తెలుస్తున్నది వచ్చే బుధవారం కాంటన్ నుంచి కరాచీ వెళ్ళే పాకిస్తానీ విమానంలో బయలుదేరుతారని తెలుస్తున్నది.

మదాం పతిమా ఎన్‌క్రుమా నరాల బలహీనతవల్ల పూర్తివిశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సలహా ఇచ్చారు.

ఈజిప్ట్‌లో జన్మించిన మదాం ఎన్‌క్రుమా గత శుక్రవారం ఉదయం తన ముగ్గురు పిల్లలతో అక్రా నుంచి కయిరో వచ్చారు.

గత గురువారం సైనిక విప్లవం జరిగిన తరువాత ఘనాలోని కొత్త ప్రభుత్వ అధికారులు మదాం పతిమాను ఆమె పిల్లలను దేశం విడిచిపెట్టి వెళ్ళడానికి అనుమతించారు.

అల్‌అహ్రామ్ పత్రిక కథనం ప్రకారం డాక్టర్లు ఆమెను పూర్తిగా విశ్రాంతి తీసుకోవలసిందని సలహా ఇచ్చారని తెలుస్తున్నది. ఆమె ఇప్పుడు కోలుకుంటున్నదని ఆమె తల్లి ఆమె ప్రక్కనే ఉన్నారని అల్‌అహ్రామ్ పత్రిక అన్నది.

నారో గేజ్ రైల్వే నష్టాలు

బ్రాడ్‌గేజ్‌నుంచి సర్దుబాటుచేయాలని అంచనాల సంఘం భావన

హ్యూర్డీ, ఫిబ్రవరి 28— నారోగేజ్ రైల్వేలవల్ల ఎప్పుడూ నష్టం రాగలదని, అందుకనుగుణంగా రవాణా సౌకర్యాలు సమకూర్చవలసి అందువల్ల ఈ రైల్వేలు గల ప్రాంతంలో బ్రాడ్‌గేజ్ రైల్వేను ఏర్పాటు చేయాలని లోకసభ అంచనాల సంఘం అభిప్రాయపడింది.

నారోగేజ్ పరిస్థితుల కారణంగా బ్రాడ్‌గేజ్ వేయడానికి వీలులేని ప్రాంతాలమీదుగా బ్రాడ్‌గేజ్ విస్తరించడం అధికం కూడా అవుతుందని పేర్కొన్నది.

సంఘం చైర్మన్ శ్రీ ఎ సి గుహ లోకసభకు నిన్న నివేదిక సమర్పించారు.

నారోగేజ్‌గల ప్రాంతాలలో రోడ్డురవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయాలన్నారు.

మార్సైల్స్ నుంచి ఇండియాకు బియ్యంనౌక

మార్సైల్స్ ఫ్రాన్స్ ఫిబ్రవరి 28— రెండు సంచుల టన్నుల బియ్యాన్ని తీసుకుని భారతనౌక జలధాతి మొన్న ఇక్కడనుంచి ఇండియాకు బయలుదేరింది.

కాథలిక్ సహాయ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈ బియ్యం ఇండియాకు పంపబడుతున్నారు.

నైరోబీలో ఏర్పాటుచేసిన 'నెహ్రూ, నవభారత ప్రదర్శనాన్ని' కీన్యా యువకులు తిలకిస్తున్నప్పటి చిత్రం

"వియత్నాంగ్‌ను స్వతంత్ర సంస్థగా గుర్తించబోము"

అమెరికా వైస్‌ప్రెసిడెంట్ హంఫ్రీ స్పష్టీకరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 28—

వియత్నాంగ్‌ను ఒక స్వతంత్ర సంస్థగా అమెరికా గుర్తించబోదని అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ హ్యూబర్ట్ హంఫ్రీ నిన్న ఇక్కడ స్పష్టం చేశారు

వియత్నామ్ శాంతి సంభాషణలలో వియత్‌కాంగ్ పాల్గొనే అవకాశమివ్వాలని సెనెటర్ రాబర్ట్ కెనెడీచేసిన సూచనను హంఫ్రీ తిరస్కరిస్తూ, వియత్కాంగ్ దళం సభ్యులు హంతకులని, దుండగులని, దురాక్రమణదారులని, దక్షిణ వియత్నామ్‌కు గర్భశత్రువులని నిందించారు.

నిన్న ఇక్కడ జరిగిన ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ వియత్నామ్‌లో స్వేచ్ఛగా ఎన్నికలు జరిపితే వియత్కాంగ్ విజయాన్ని సాధించగలదన్న నమ్మకం తనకు లేదని ఆయన అన్నారు.

శాంతి సంభాషణలు జరగడానికి వియత్కాంగ్ అనక్తి చూపుతున్నట్టు తనకు కనిపించలేదని హంఫ్రీ పేర్కొన్నారు.

బ్రిటన్‌పై హానోయ్ విమర్శ

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 28— వియత్నామ్‌లో అమెరికా కొనసాగిస్తున్న దురాక్రమణ చర్యలను బ్రిటన్ ఎలా సమర్థిస్తున్నదని ఉత్తర వియత్నామ్ నిన్న నిందించింది

వియత్నామ్‌లో శాంతి విఘాతానికి ఉత్తర వియత్నామే బాధ్యత అని బ్రిటిష్ ప్రధాని విల్సన్ ఇటీవల చేసిన ప్రకటనను ఖండిస్తూ ఉత్తర వియత్నామ్ పై ప్రకటన చేసింది

హానోయ్‌కి ఎమెన్ సమర్థన

ఉత్తర వియత్నామ్ ప్రెసిడెంట్ డాక్టర్ హోచిమిన్ బ్రానిని లేఖకు ఎమెన్ ప్రెసిడెంట్ అబ్దుల్లా ఆరీ సలాల్ సమాధానం పంపుతూ, తమ దేశం అమెరికా దురాక్రమణను ఖండిస్తూ, వియత్నామ్ ప్రజల స్వాతంత్ర్య పోరాటాన్ని బలపరుస్తున్నదని తెలియజేశారు.

హాంగ్‌కాంగ్ నౌకపై గెరిల్లాల దాడి

సైగాన్, ఫిబ్రవరి 28—నిన్న సైగాన్ నదిలో హాంగ్‌కాంగ్‌కు చెందిన వాణిజ్య నౌకపై వియత్‌కాంగ్ గెరిల్లాలు కాల్పులు జరిపి రాత్రి ఒక్కటి తరిమివేశారు ఈ సంఘటనలో నౌకలో వున్నవారెవరో అరుగురు గాయపడ్డారు.

దక్షిణ వియత్నామ్‌లో మొగాదిషో అమెరికన్ సైనిక దళాలు గెరిల్లాలపై పెద్ద ఎత్తున దాడులు కొనసాగిస్తున్నాయి. ఇత్తరాది రాష్ట్రాలలో ప్రభుత్వ గస్తీ కేంద్రాలపై గెరిల్లాల దాడులు కొనసాగిస్తున్నారు.

తిరుగుబాటు కోట్టాయ్ కోట్టమీద ఫిబ్రవరి 21 వ తేదీ నాడు కాంబోడియా రెండు ఫ్యాసిలిడర్ బస్సులు ఢీకొనగా వీరు గుర్తు గాయపడ్డారని అందులో నలుగురికి తీవ్రమయిన గాయాలు అయ్యాయని తెలియవచ్చింది.

బిజూ పట్నాయక్‌కు ఒరిస్సా కాంగ్రెసు అభ్యర్థన

రాజ్యసభ ఎన్నికలకు నిలబడవద్దని విజ్ఞప్తి

భువనేశ్వర్, ఫిబ్రవరి 28— ఉత్కల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నిన్నరాత్రి ఆమోదించిన ఏకగ్రీవ తీర్మానంలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్‌ను రాష్ట్ర బృహత్పథకాల దృష్ట్యా తన రాజ్యసభ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవలసిందిగా కోరింది.

ఈ తీర్మానాన్ని ముఖ్యమంత్రి శ్రీ సదాశివ త్రిపాఠి ప్రతిపాదించగా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ విజయకుమార్ పాణి బలపరచారు.

రాజ్యసభకు జరగబోయే ద్విసభ్య ఎన్నికలకు ఒరిస్సానుంచి కాంగ్రెసు తరపున అభ్యర్థిత్వాన్ని దాఖలుచేసిన 56 మందిలో శ్రీ బిజూ పట్నాయక్ ఒకడు.

ఇటలీ కానుకగా పదిటన్నుల పాలపొడి

మొదటి దఫాగా 506 గ్రాముల రవాణా

బొంబాయి, ఫిబ్రవరి 28—ఇటాలియన్ సెనెటర్ మాగ్లియానో నిన్నరాత్రి రోమ్ నుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు ఆయన 506 కిలోగ్రాముల పాలపొడి తీసుకుని వచ్చారు ఆయన ఈ పాలపొడిని ఇండియాకు ఇటలీ కానుకగా అందజేస్తారు

ఇటలీ వార్తాపత్రిక వంపం లాన్సాపో ఇండియాకు కానుకగా మొత్తం పది టన్నుల పాలపొడిని పంపడానికి సంకల్పించింది ఇప్పుడు ఇక్కడికి చేరినది అందులోభాగమే మిగిలినది త్వరలోనే రవాణా అవుతుంది

హంగరీ ప్రధాని స్వదేశం పయనం

బొంబాయి ఫిబ్రవరి 28— హంగరీప్రధాని యూనోకాదార్ తన బృందం నవీతంగా నేటి ఉదయం ప్రత్యేక విమానంలో ఇక్కడి నుంచి బయలుదేరి స్వదేశానికి వెళ్ళారు. ఇండియాలో ఆయన రెండు రోజులు బస చేయవలసి వచ్చింది.

వారికి విమానాశ్రయంలో మహారాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ పాటిల్ మేయర్ శ్రీ మోహన్, షెరిఫ్ శ్రీ నందాగారం జోషి ప్రభృతులు వీడ్కోలు చెప్పారు.

శ్రీ కలాయ్ గౌరవార్థం బొంబాయిలో జరిగిన ఉత్సవాలకు సంబంధించిన 21 చిత్రాల అల్బమ్‌ను రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ పాటిల్ అయనకు సమర్పించారు

అపదలో వున్న మహిళలకు సంక్షేమ గృహం

ఢిల్లీలో శ్రీమతి కమలాదేవి శంకుస్థాపన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28— కష్టస్థితిలో వున్న మహిళల సంక్షేమగృహానికి అఖిలభారత మహిళాశక్తి వ్యవస్థాపకురాలు శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయ నిన్న ఇక్కడ శంకుస్థాపనచేశారు. అఖిలభారత మహిళాశక్తి వారు ఈ సంక్షేమ గృహాన్ని నిర్వహిస్తారు.

శ్రీమతి చట్టోపాధ్యాయ ఈ సందర్భంగా సభలో ప్రసంగిస్తూ ఆపదలోవున్న మహిళలకు నివాసాన్ని కల్పించి వారి సంక్షేమానికి కృషి చేసే సమిత్తు గృహాన్ని ఏర్పాటు చేసినట్టుగా చెప్పారు అఖిలభారత మహిళా శక్తి గత కొద్దిసంవత్సరాలుగా దేశంలోని మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్నదని చెప్పారు. కుటుంబనియంత్రణ కార్యక్రమాన్ని మహిళాశక్తి గత 1921 సంవత్సరంలోనే ప్రారంభించినట్టుగా అమె తెలియజేశారు.

(! ఎ పేజీ తరువాయి)

కొనసాగించడం జరిగిందని శ్రీ మోహనరావు ప్రశ్నించారు ఈ విషయం ఎరిశీలిస్తానని మంత్రి చెప్పారు.

సంవత్సరానికి ఒక పర్యాయమైనా చాలా ఎంపాయతీలు గ్రామసభలుకాని, సమావేశాలుకాని వేయడం జరగడంలేదని శ్రీ పోతుల గున్నయ్య ఫిర్యాదుచేశారు పై బ్రీజు రీడింగ్ రూంలు లేవన్నారు. వార్తాపత్రికలను బ్రీడు చేసే అధికారం ఎంపాయతీలకు ఇవ్వాలన్నారు 'పంచాయతీరాజ్' మాసపత్రిక అన్ని పంచాయతీలకు వస్తున్నదని,అందులో అన్ని విషయాలు ఉంటాయని మంత్రి చెప్పారు.

ఎక్కువ శక్తిగల ట్రాన్స్‌మిటర్లు

రెండుచోట్ల నెలకొల్పనున్నట్టు శ్రీ రాజ్‌బహదూర్ వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 28— దేశంలోని తూర్పు, పశ్చిమ ప్రాంతాలలో త్వరలో అధిక శక్తివంతమైన రెండు ట్రాన్స్‌మిషన్ నెట్లను నెలకొల్పాలని భారత ప్రభుత్వం సంకల్పించినట్టు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ నిన్న ఇక్కడ చెప్పారు.

పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ యుగోస్లావియా నుంచి వచ్చే అధిక శక్తిగల ట్రాన్స్‌మిషన్‌నెట్టు కలకత్తాలో 1967 వ సంవత్సరాంతానికి పని చేయడం ప్రారంభించగలదని ఇది తూర్పు ప్రాంతానికి ఉపయోగపడగలదని ఆయన అన్నారు.

రష్యానుంచి వచ్చే మరొక నెట్టు పశ్చిమ ప్రాంతంలో 1968వ సంవత్సరం ప్రాంతంలో పని ప్రారంభించగలదన్నారు.

ఇదిగాక మరిరెండుచోట్ల 250 కిలోవాట్ల శక్తి గలరెండు కేంద్రాలను నెలకొల్పాలని భారత ప్రభుత్వం సంకల్పించినదని అవి ఎక్కడ నెలకొల్పేది త్వరలో నిర్ణయం కాగలదని ఆయన అన్నారు.

సాధ్యమైనంత త్వరలో వీలైనంత పెద్ద ఎత్తున టెలివిజన్ సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం యత్నిస్తున్నదని ఆయన అన్నారు.

పాలకొల్లు, ఫిబ్రవరి 28 — ఇక్కడి వర్తక గుమాస్తాల సంఘం ఆధ్వర్యాన త్యాగరాజ భవనంలో ఇటీవల శ్రీ త్యాగరాజ, నారాయణదాసు వర్ధంత్యుత్సవాలు జరిగాయి.

బొంబాయిలో సావర్కార్‌కు అంత్యక్రియలు

బొంబాయి, ఫిబ్రవరి 28— శ్రీ వి. డి. సావర్కార్ భౌతికదేహానికి నిన్న రాత్రి ఇక్కడ సోనాపూరు స్మశానంలో అంత్యక్రియలు జరిగాయి ఆయన మృతదేహాన్ని విద్యుచ్ఛక్తితో దహనం చేశారు.

వీర సావర్కార్ కుమారుడు శ్రీ విశ్వాస రావు సావర్కార్ స్మశానంలో ఎలెక్ట్రిక్ యంత్రం మీటనొక్కి తన తండ్రి భౌతిక కాయానికి తుదిక్రియలు చేశారు.

స్మశానంలో శ్రీ సావర్కార్ భౌతిక కాయాన్ని ఎలెక్ట్రిక్ యంత్రంపై పెట్టేముందు వేలాది శ్రీ పురుషులు కడసారి జాతీయ విప్లవయోధుని దర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

అఖిలభారత హిందూమహాసభ అధ్యక్షుడు శ్రీ నిత్యానాయక్ బెనర్జీ అఖిలభారత జనసంఘం అధ్యక్షుడు శ్రీ బి ఎస్ వ్యాస్, శ్రీ పి కె అత్రే, తదితర ప్రముఖులు శ్రీ సావర్కార్‌కు తుది శ్రద్ధాంజలి ఘటిస్తూ, దేశానికి ఆయన చేసిన అనన్యసేవను ప్రస్తుతించారు.

డాంగే శ్రద్ధాంజలి

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే నిన్న శ్రీ వి. డి. సావర్కార్‌కు జోహారు అర్పిస్తూ, ఆయన విప్లవకారులలో అగ్రేసరుడని, భారత స్వాతంత్ర్యోద్యమానికి పితామహుడని వినుతించారు.

కేరళ అసెంబ్లీ మాజీ సభ్యుడు, ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ శ్రీధర్ ఫిబ్రవరి 27వ తేదీన మరణించినట్టు తిరువేంద్రం వార్త

ఆంధ్రజ్యోతి

యాజమాన్యం తదితర వివరాలు

పారం IV

(8 వ నిబంధన చూడండి)

1	ప్రచురణ స్థలం	విజయవాడ
2	ఎంత కాలానికొకసారి ప్రచురణ జరిగేది	ప్రతి రోజు
3.	ముద్రాపకుని పేరు జాతీయత ఎడ్రస్	శ్రీ కె ఎల్ ఎన్ ప్రసాద్ హిందు బృందావన్ సూర్యారావుపేట విజయవాడ
4	ప్రచురణకర్త పేరు జాతీయత ఎడ్రస్	పై విధంగానే
5	ఎడిటర్ పేరు జాతీయత ఎడ్రస్	శ్రీ నార్ల వెంకటేశ్వరరావు హిందు నరసింహారావునాయుడు వీధి విజయవాడ

6. ఈ వార్తాపత్రిక యజమానుల పేర్లు ఎడ్రస్‌లు మొత్తం పెట్టుబడిలో నూటికి ఒక వంతుకంటె ఎక్కువగా వాటాలున్న భాగస్వాములు లేక వాటాదారులు

షేర్‌హోల్డర్స్

1. శ్రీ ఎం. హరిశ్చంద్రప్రసాద్, తణుకు.
2. శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, నరసింహారావునాయుడు వీధి, సూర్యారావుపేట, విజయవాడ.
3. శ్రీ కె ఎల్ ఎన్ ప్రసాద్, బృందావన్, సూర్యారావుపేట, విజయవాడ.
4. శ్రీ జె. వి సోమయాజులు, 337, తంబుచెట్టి వీధి జి టి, మద్రాసు
5. శ్రీ వై. రామకృష్ణప్రసాద్, క్రిసెంట్ పార్క్‌రోడ్, గాంధినగర్, మద్రాసు-20.
6. శ్రీ వి. పుండరీకాక్షుడు, గాంధినగర్, విజయవాడ.
7. శ్రీ నార్ల మోహనదాస్ } సూర్యారావు
8. శ్రీమతి ఎన్. శారద } పేట
9. శ్రీ నార్ల దుర్గాదాస్ } విజయవాడ
10. శ్రీ పి. వి. జి రాజు మినిస్టర్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.
11. శ్రీ ఎన్. వి. పి. పట్టాభిరామారావు, కపిశేశ్వరపురం , రామచంద్రపురం తాలూకా, తూ॥ గో॥ జిల్లా.
12. శ్రీమతి ఎన్. వి. కె రాజేశ్వరమ్మ, C/o శ్రీ యన్. వి పి. పట్టాభిరామారావు, కపిశేశ్వరపురం.
13. శ్రీ జి ఎన్. రాజు, నీరినగర్, విజయవాడ.
14. శ్రీమతి కె సుశీల, 79, 11 మెయిన్ రోడ్, గాంధినగర్, మద్రాసు.
15. శ్రీ వి. కోటయ్యాద్రి, యలమర్రు, గుడివాడ తాలూకా, కృష్ణాజిల్లా.
16. Dr. జయంతి ధర్మరేజ, "విల్లామైథేలి" అవెన్యూరివిఎన్స్, ఫ్రాన్సు.
17. శ్రీ ఎం. తిమ్మరాజు, తణుకు.
18. శ్రీ ఎం. వెంకట్రాయుడు ,,
19. శ్రీ వి. వి రామయ్య, ,,
20. శ్రీ వై నారాయణరావు చౌదరి ,,
21. శ్రీ ఎన్. సురేంద్రనాథ్‌చౌదరి, తణుకు
22. శ్రీ ఎన్. మృత్యుంజయరావు, తణుకు.
23. శ్రీమతి పి. అచ్చాయమ్మ, దొమ్మేరు, పశ్చిమగోదావరిజిల్లా.
24. శ్రీ ఎల్. వి ప్రసాద్, 55, III మెయిన్‌రోడ్, గాంధినగర్, మద్రాసు.
25. శ్రీ ఎం. గంగప్ప, ఎమ్మిగనూర్, కర్నూలు జిల్లా.
26. శ్రీ వి. వేణుగోపాలరావు, రుద్రపాక పోస్టు, (వయా) గుడివాడ. కృష్ణాజిల్లా.
27. శ్రీ ఎస్ బి పి బి. కె సత్యనారాయణ రావు, కపిశ్వరపురం, రామచంద్రపురం తాలూకా, తూ॥ గో॥ జిల్లా.
28. శ్రీమతి ఎం. చంద్రమతిదేవి, C/o శ్రీహరిశ్చంద్రప్రసాద్, తణుకు.
29. శ్రీ ఎ. నాగేశ్వరరావు,33, చామియర్స్ రోడ్, మద్రాసు-28.
30. శ్రీ డి. మధుసూదనరావు, 33, సారంగ పాణి వీధి, మద్రాస్-17,
31. శ్రీమతి జి. సావిత్రి, 11, హబిబుల్లా రోడ్, మద్రాసు-17.
32. శ్రీ ఎ వెంకటసుబ్బారావు, పునాదిపాడు పోస్టు, (వయా) కంకిపాడు, కృష్ణాజిల్లా.
33. శ్రీ డి వెంకటసూర్యనారాయణమూర్తి, చింతలూరు, ఆలమూరు పోస్టు, తూర్పు గోదావరిజిల్లా.
34. శ్రీ ఎ. శేషగిరిరావు, మాదులీనగర్, విజయవాడ.
35. శ్రీమతి బొప్పన సీతారావమ్మ, W/o శ్రీ బొప్పన హనుమంత

ఆహార మండలాలు రద్దుచేసే సమస్య

ప్రభుత్వం నియమించిన కమిటీ పరిశీలనలో కలదని కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

1966 లో నిల్వల పరిస్థితి సంతృప్తికరంగా వుండదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28—

ఆహార మండలాలను రద్దుచేసే సమస్యను పరిశీలించడానికి ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించినదని, దీనిపై ఒక నిర్ణయాన్ని గైకొనే నిమిత్తం కమిటీ సిఫారసులకోసం వేచి వున్నామని కేంద్ర, ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీ ఎమ్.ఎమ్ ఖారియా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి పైవిధంగాచెప్పారు.

అలహాబాద్ జిల్లాలోని ఒక తాలుకాలో ఇద్దరు వ్యక్తులు ఆకలి బాధతో మరణించారన్న వార్త ప్రభుత్వం దృష్టికి వచ్చినదా అని శ్రీ చంద్రశేఖర్ ప్రశ్నించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కోరిన ప్రకారం కడచిన మాసంలో దిగుమతి చేసిన గోధుమలో 60 వేల టన్నులను కేంద్ర ప్రభుత్వం ఆ రాష్ట్రానికి కేటాయించినదని, ఈ నెలలో ఉత్తరప్రదేశ్‌కు గోధుమ కోటాను 70 వేల టన్నులకు పెంచామని ఆకలి చావుల విషయమై సమాచారం వంపవలసిందిగా తాను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగలనని చెప్పారు.

ఈ యేడాదిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి బాగా దెబ్బతిన్నందువల్ల తగినంతగా బఫర్ నిల్వలు చేయడం సాధ్యపడక పోవచ్చునని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

శ్రీ ఎమ్. సి. షా ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానమిస్తూ 40 లక్షల టన్నుల గోధుమ, 20 లక్షల టన్నుల బియ్యం నిల్వ చేయాలని ఇండియా సంకల్పించినదని చెప్పారు.

ఆహారధాన్యాల నిల్వ విషయంలో 1963 మధ్యభాగం వరకు పరిస్థితి సంతృప్తికరంగానే వున్నదని, అప్పటికి 19 లక్షల టన్నుల గోధుమ, 5.6 లక్షల టన్నుల బియ్యం నిల్వచేయబడినవని చెప్పారు. ఆ తర్వాత వచ్చిన రెండు వంటల కాలంలోను ఉత్పత్తులు బాగా దెబ్బతినడంవల్ల బఫర్ నిల్వలను ప్రభుత్వం వెలికితీయ వలసి వచ్చింది. ఈ నిల్వలు బాగా తగ్గిపోతున్నవని మంత్రి చెప్పారు.

లోకసభలో ప్రకటన

పంజాబ్‌లోని వర్తకులవద్ద గల మొత్తం మిగులు ధాన్యాన్ని ప్రభుత్వం సరసమైన ధరలకు కొనుగోలు చేయడానికి సిద్ధంగా వున్నదని కేంద్రమంత్రి శ్రీ సి.సుబ్రహ్మణ్యం నేడు లోకసభలో ప్రకటించారు.

రైతులకు వర్తకులు తాము చెల్లించిన ధరల కంటే ఎక్కువ ధరలకు ఆహార ధాన్యాలను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి ప్రభుత్వం అనుమతించదని ఆయన స్పష్టం చేశారు.

శ్రీ ప్రకాశ్ వీర్‌శాస్త్రి అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, పంజాబ్‌లోని ధాన్యం వర్తకులవద్ద క్రిందటి యేడాది పంటకు సంబంధించిన 68 వేల టన్నుల ఆహారధాన్యాలు నిల్వవున్నవని చెప్పారు.

మిగులుధాన్యాలు వృధాకాకుండా ప్రొక్యూర్ చేయడానికి ప్రభుత్వం తగుచర్యలు తీసుకుంటున్నదా అని స్పీకర్ జోక్యంచేసుకుని మంత్రిని ప్రశ్నించగా, ప్రొక్యూర్‌మెంట్ జరపడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం బదులుచెప్పారు.

ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదిక వచ్చే మార్చి నెలాఖరుకు అందగలదని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

అనేక ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించిమీదట ఆహారధాన్యాలు కొరతగా వున్న పరిస్థితిలో ఆహారపరిస్థితిని తట్టుకొనడానికి మండలాలవద్దత సముచితమైనదని ప్రభుత్వం అభిప్రాయపడిందని, కాని ఈ పద్ధతివల్ల కొన్ని చిక్కులు ఉత్పన్నమవుతున్నందువల్ల మొత్తం సమస్య పరిశీలనకు ప్రత్యేక కమిటీని నియమించడం జరిగింది. ఈ కమిటీ సూచించే సిఫారసులను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించగలదని శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

నాగపూర్‌కు నేపాల్ రాజదంపతుల పునరాగమనం

చాందా జిల్లాలో వేట

వారంరోజులు వీరు అక్కడ వేట కొనసాగించారు. ఒక పెద్ద పులిని, ఒక "పంథర్" ను రాజా వేటాడాడు.

వీరి వెంటవున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ కూడా ఒక అడవులిని వేటాడాడు.

రాజ దంపతులు మార్చి మూడవతేదీ వరకు ఇక్కడ ఉండవలసింది. అయితే వారు తమ కార్యక్రమాన్ని మార్చుకున్నారు. నేటి సాయంత్రం శ్రీ నాయక్‌తో సహా వారు బొంబాయి బయలుదేరుతున్నారు.

నాగపూర్, ఫిబ్రవరి 28— నేపాల్ రాజు మహేంద్ర, రాణి రత్నలు తోడవ నుంచి నే దిక్కడకు తిరిగివచ్చారు.

స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి ఆరోగ్య పరిస్థితి

క్రమంగా కోలుకుంటున్నట్టు అసెంబ్లీలో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 28—

నిన్న రాత్రి స్వల్పంగా గుండెపోటుతో బాధపడి, ఇక్కడి ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో చేరిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ వి. వి. సుబ్బారెడ్డికి కొంతవరకు స్వస్థత చేకూరినదని డాక్టర్లు తెలియజేశారు.

డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవ నాయక్ నేడు అసెంబ్లీ సమావేశమైనప్పుడు ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ సంగతి చెప్పారు.

స్పీకర్ ఆరోగ్యాన్ని పరామర్శించడానికి పెక్కుమంది సభ్యులు ఆసుపత్రికి వెళ్ళినందున సభకు చాలా తక్కువమంది మాత్రమే హాజరైనారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ బి. ధర్మభిక్షం ప్రతిపాదించగోరిన సభా హక్కుల తీర్మానాలపై మార్చి అయిదవ తేదీన స్పీకర్ రూలింగ్ ఇస్తారని శ్రీనాయక్ ప్రకటించాడు.

కమ్యూనిస్టు సభ్యులతో కూర్చున్న మంత్రి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 28—

బహుశా శ్రీ పోతుల గున్నయ్యకు స్పష్టంగా కనిపించడానికేమో నేడు శాసనసభలో మంత్రి శ్రీ సుబ్బారెడ్డి కమ్యూనిస్టు సభ్యులతోను, డాక్టర్ లక్ష్మీనరసయ్య శ్రీమతి రొడామిస్త్రీ చెంతనవెళ్ళి కూర్చున్నారు.

శ్రీ పిల్లలమర్రి బట్టెట్టుపై ప్రసంగిస్తూ వుండగా వెనుక వెంచ నుంచి శ్రీ పోతుల గున్నయ్య లేచి సభలో మంత్రులుకాని, కోరం కాని లేదన్నారు.

ముందు వరసలోనే వున్న ముగ్గురు మంత్రులలో డాక్టర్ చెన్నారెడ్డి లేచి తాము సభలోనే వున్నామని తెల్పుతూ వుండగా కోరం గంట మ్రోగింది.

ఈలోగా శ్రీ సుబ్బారెడ్డి, డాక్టర్ లక్ష్మీనరసయ్య వెరొకవైపు వెళ్ళి కూర్చున్నారు.

విజయవాడవద్ద పండ్ల ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ

25 లక్షల వ్యయంతో నెలకొల్పనున్నట్టు వ్యవసాయమంత్రి శ్రీ సుబ్బారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 28—

విజయవాడవద్ద 25 లక్షల రూపాయల వ్యయంతో మామిడి, టొమేటో పండ్లను ప్రాసెస్‌చేయడానికి ఉపయోగించే ఫ్యాక్టరీని ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి శాసనసభలో నేడు చెప్పారు.

శ్రీ స్వర్ణ వేమయ్య ప్రశ్నకు మంత్రి పై సమాధానం చెప్పారు.

రాష్ట్రంనుంచి అనాస, అరటిపండ్ల ఎగుమతి పెంపుదల ప్రతిపాదనల విషయంలో సాధించిన ప్రగతిని కొన్ని ప్రత్యేక ప్రశ్నలకు సమాధానంగా ఆయన వివరించారు.

మద్రాసులో అరటి, ద్రాక్షల ఎగుమతికి ఏర్పాటయిన పండ్ల అభివృద్ధి సంస్థ ఇంకా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నదని శ్రీ సి. రామిరెడ్డికి చెప్పారు.

ద్రాక్ష పండ్లకు సంబంధించిన కొంత మాదిరి సరకును సంస్థవారు సింగపూర్ పంపించడం జరిగిందని కూడా అన్నారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి 30 వేల టన్నుల అరటిపండ్లనుఎగుమతిచేయచ్చునని అంచనా చేయడం జరిగిందన్నారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిశీలించడం జరుగుతున్నదన్నారు. పండ్లను విమానాలద్వారా ఎగుమతి చేయడం అంత లాభదాయకంకాదని, ఎయిర్‌కండిషన్ చేసిన నౌకలద్వారా పంపవలసి ఉంటున్నదని అన్నారు.

ప్రభుత్వం ద్రాక్షరసం ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ప్రారంభించే ప్రతిపాదన ఏదీ లేదని శ్రీ ఎస్. వేమయ్యకు ఆయన చెప్పారు.

వక్కలు, లవంగాల అమ్మకంలో సహకార సంస్థలు బ్లాక్‌మార్కెట్టు చేస్తున్నాయని అనేకమంది సభ్యులు ఫిర్యాదుచేశారు.

వక్కలు, లవంగాల కోటాను అనేకమంది వర్తకులకు, కొన్ని సహకార సంఘాల దుకాణాలకు కేటాయించడం జరిగిందని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. సహకార సంస్థలు కూడా భారీయెత్తున బ్లాక్ మార్కెట్ చేస్తున్న అంశం పలువురు సభ్యులు ప్రస్తావించారు. నిర్దుష్టమయిన ఫిర్యాదులు తన దృష్టికి తీసుకువస్తే కఠినమైన చర్య తీసుకోవడం జరుగుతుందని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

ముత్తాలరద్దు

ఈనాముల రద్దు నట్టాన్ననుసరించి ఆరు సంవత్సరాల క్రితం విశాఖపట్నం జిల్లా పాడేరు తాలూకాలోని తాలాంచుల ముత్తాలను రద్దుచేయడం జరిగిందని శ్రీ టి. కొండలరావుకు రెవిన్యూ శాఖ మంత్రికి మాదుగా శ్రీ వి. వి. నరసింహారావు చెప్పారు. సర్వే, సెటిల్‌మెంట్ కార్యక్రమాలను చేబూనే విషయం డైరెక్టర్ పరిశీలనలో కలదని చెప్పారు.

విశాఖపట్నం జిల్లా చింతలపాలెం, శృంగవరపుకోట తాలూకాలలోని మొఘపాఖాముల పట్టా విషయంలోగల వివాదాన్ని శ్రీ కె. గోవిందరావు ప్రత్యేక ప్రశ్నపై మంత్రి వివరించారు.

గత సంవత్సరం ఆగస్టులో 144వ సెక్షన్ సాగుచేస్తున్న కొబ్బరాకులపై విధించిన అంశాన్ని కూడా వివరించారు.

రొంగద్ద పంపింగ్ స్కీమ్

యాదు గోదావరి జిల్లాలోని రొంగద్ద పంపింగ్ స్కీమ్‌కింద రైతులను ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జీలు చెల్లించవలసిందిగా కోరిన విషయాన్ని ఆయన వివరించారు.

పెరుమాళ్ళపల్లి చెరకు పరిశోధనా కేంద్రం

తిరుపతి సమీపంలో గల పెరుమాళ్ళపల్లిలో చెరకు పరిశోధనా కేంద్రం 1964 లో నెలకొల్పడం జరిగిందని, ఇంతవరకు దానిపై రెండు లక్షలు వ్యయవరచడం జరిగిందని శ్రీ ఎ. పర్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానంగా వ్యవసాయ శాఖ మంత్రి చెప్పారు. అయితే అవరోధనా కేంద్రం నుంచి అవాయం మూడు పేలు.

ఉప సర్‌పంచ్ దొంగ రశీదులు

మెదక్ జిల్లా అందోల్ తాలూకా తెంట్టి గ్రామ ఉప సర్‌పంచ్ అధికారం లేకుండా వేరే మొహరుతో వసూళ్ళుచేసి రసీదులు ఇచ్చారు. తరువాత ఆ పుస్తకాలను స్వాధీనం చేసికోవడం జరిగింది. ఆయనను అధికారం నుంచి తొలగించాలా, ఆయనపై కేసుపెట్టాలా. ఏ విధమైన చర్య తీసుకోవలసినది కలెక్టర్ పరిశీలిస్తున్నారు.

శ్రీ రామచంద్రరావు దేశపాండే ప్రశ్నకు సమాధానంగా పై విషయాన్ని వంచాయతీరాజ్ శాఖామంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య చెప్పారు.

బంచెరికింద ఇంతవరకు ఆ ఉప సర్‌పంచ్ 60 రూపాయలు వసూలుచేశారని, ఈ విషయం గత ఆగస్టులో కనుగొనడం జరిగిందని మంత్రి చెప్పారు.

వరంగల్ తాలూకాలోని ముగ్గురు సర్‌పంచ్‌లను సమావేశాలు జరపని కారణంగా తొలగించడం జరిగిందని శ్రీ ఎస్. మోహనరావుకు మంత్రి చెప్పారు

అధికారులు నలుగురిని తొలగించే విషయం సిఫారసు చేస్తే ముగ్గురినే ఎందుకు

(మిగతా 3 వ పేజీలో)

ఏర్పరిచిందని అన్నారు. ప్రభుత్వం ఈ విషయమై సాధ్యమైనంత కృషిచేస్తున్నదని అన్నారు. ప్రస్తుత పరిస్థితులవల్ల రాష్ట్రంలో ఉత్పత్తి అభివృద్ధి పథకాలకు అధిక ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని అన్నారు.

'ఇందిర-అయూబ్ సమావేశం జరగాలి'

శ్రీ జయప్రకాశ్ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27—తాష్కెంట్‌లో ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య కుదిరిన పరస్పర అవగాహనను మరింత పెంపొందించడానికై ప్రధాని ఇందిరాగాంధీ వీలైనంత త్వరలో పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌నుకలుసుకోవాలని సర్వోదయనాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడ సూచించారు.

ఈ సమావేశం ఏర్పాటుకు ఇండియా వ్యాపారత తీసుకొనాలని ఆయన అన్నారు.

రావల్పిండిలో మంగళవారం ఇండియా, పాకిస్తాన్‌లమధ్య మంత్రుల స్థాయి సమావేశం జరగనున్న సందర్భంగా తాష్కెంట్ ప్రకటనను గురించి నేడు ఇండో-పాక్ సామరస్య సాధన బృందం ఏర్పాటుచేసిన సభలో జయప్రకాశ్ ప్రసంగిస్తూ ఉభయ దేశాల నాయకులు వ్యక్తిగతంగా ఒకరి నొకరు అవగాహనచేసుకొనడం తాష్కెంట్ ప్రకటనలోని ముఖ్యాంశమన్నారు.

ఇండియా కొత్త ప్రధాని, పాక్ అధ్యక్షుడు అయూబ్‌ల సమావేశం జరిగితే తాష్కెంట్ ప్రకటన అమలుకు చాలా దోహదం తేగలదని ఆయన పేర్కొన్నారు.

పంజాబు గవర్నర్ పదవి

హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం రాజీనామా ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27— పంజాబు గవర్నర్ పదవికి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ఇచ్చిన రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు.

మార్చి 15వతేదీ నుంచి ఇది అమలుకు రాగలదు.

15వ తేదీవరకు తనకు శెలవు మంజూరు చేయవలసిందని ఆ తేదీనుంచి తనను పదవీ బాధ్యతల నుంచి తప్పించవలసిందని హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం కోరారు.

ఇబ్రహీం శెలవులోవున్న కాలంలో ఆయనస్థానే గవర్నర్ ఎవరి బాధ్యతలను ఇప్పటిలాగే సర్దార్ ఉజ్జల్‌సింగ్ నిర్వహించగలరని రాష్ట్రపతి భవన్‌నుంచి వెలువడిన ప్రకటన తెలుపుతున్నది.

రెండు సంవత్సరాలలో 'బాహుదా' ప్రాజెక్టు

శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 28—

చిత్తూరు జిల్లాలో గతవారం శంకుస్థాపన మహోత్సవం జరిగిన బాహుదా ప్రాజెక్టు రెండు సంవత్సరాలలో పూర్తికాగలదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి శాసనసభలో నేడు చెప్పారు.

శ్రీ డి. సీతారామయ్య ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానం చెబుతూ మార్చి ఆఖరునాటికి ఈ ప్రాజెక్టుపై రెండులక్షలు ఖర్చుపెట్టడం జరగగలదన్నారు.

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ, ధర్మాదాయ సంస్థల నవరణబిల్లుపై జాయింట్ సెలక్టు కమిటీ నివేదికను సమర్పించడానికి సభవారు మార్చి 30 వరకు కాలపరిమితిని పొడిగించారు. ఈ తీర్మానాన్ని మంత్రి శ్రీ వి.వి. నరసింహారావు ప్రతిపాదించారు.

పంజాబీ సుబా సమస్యపై మార్చి ఆఖరుకు తుదినిర్ణయం

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సూచన

సత్వర పరిష్కారాన్ని కాంక్షిస్తున్నట్టు సంత్ ఫతేసింగ్‌కు లేఖ

అమృత్‌సర్, ఫిబ్రవరి 27—

పంజాబీ సుబా సమస్యపై ప్రభుత్వనిర్ణయం మార్చి నెలాఖరుకుగాని, ఏప్రిల్ మొదటివారంలోగాని ప్రకటించనున్నట్టు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సూచించారు.

సంత్ ఫతేసింగ్‌కు ప్రధాని ఒక లేఖ వ్రాస్తూ సుబా సమస్యపై ప్రభుత్వ విధానం గత సెప్టెంబర్ నెలలో పార్లమెంటులో ప్రకటించిన విధంగానే వుందని హామీ యిస్తూ ప్రభుత్వ నిర్ణయం వెలువడేవరకు నిరశన దీక్ష సంకల్పాన్ని వాయిదా వేసుకొనాలని ఫతేసింగ్‌ను కోరారు.

శ్రీమతి గాంధి వ్రాసిన లేఖ నేడు విడుదల అయింది.

సుబాసమస్యను సత్వరంగా పరిష్కరించాలని తాను ఆత్రుత చెందుతున్నానని ఆమె ఈ లేఖలో వివరించారు.

ఉయ్యూరు పోస్టాఫీస్ హోదా పెంపుదల

తిరిగొప్పుల, ఫిబ్రవరి 28— కృష్ణాజిల్లా ఉయ్యూరు గాంధి పోస్టల్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యాన స్థానికపోస్టాఫీస్ లోయర్ సెలక్షన్ గ్రేడ్ ఆఫీసుగా మార్చిన సందర్భంలో జిల్లా పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ శ్రీఎం. ఎ. హాడి అధ్యక్షతన 23 వ తేదీన బహిరంగసభ జరిగింది. పోస్టుమాస్టర్ శ్రీ కె. అప్పయ్య స్వాగతం చెప్పారు.

సూపరింటెండెంట్ శ్రీ హాడి తనప్రసంగంలో ఉయ్యూరు బ్రాంచిఆఫీసను 1893లో ప్రారంభించారని, 1905లో సబ్ ఆఫీసుగా, ఎల్. ఎస్. జి. ఆఫీసుగా అభివృద్ధిచెంది గత సెప్టెంబర్‌లో ఉయ్యూరు ప్రత్యేక సబ్ డివిజన్ ఏర్పడినందుకు హర్షం వెలిబుచ్చారు. మూడవప్రణాళికాకాలంలో 100 బ్రాంచిఆఫీసులు, 17 బ్రాంచి, డిపార్ట్‌మెంటల్ ఆఫీసులు వున్నాయని, 12 ఆఫీసులకు టెలిగ్రాఫ్‌ఏర్పాటు జరిగినదని, 357 బ్రాంచి ఆఫీసులు సేవింగ్స్ బ్యాంకిసౌకర్యం పొందాయని, మొత్తం 1,095 గ్రామాలలో 707పోస్టాఫీసులు వున్నాయని ఆయన పేర్కొన్నారు.

పోస్టల్ ఇన్‌స్పెక్టర్ షేక్ మహబూబ్ ప్రసంగించిన అనంతరం క్లబ్ కార్యదర్శి శ్రీ బి. కృష్ణమూర్తి వందనసమర్పణ చేశారు.

కేరళ ఆహార ఆందోళన ఉద్యమబాధిత కార్యక్రమాన్ని నిర్ణయించడానికి ఫిబ్రవరి 27వ తేదీన జరగనిలవిన సమరసమితి సమావేశం మార్చి ఆరవతేదీ నాటికి వాయిదా పడినట్లు తిరువేంద్రం వార్త.

నవసమాజ నిర్మాణం మనలక్ష్యం'

శ్రీ కామరాజ్ వివరణ

నూర్మిల్లి, ఫిబ్రవరి 27—ప్రతి వ్యక్తి సుఖజీవనం సాగించడానికి దోహదం చేసే సమాజాన్ని నిర్మించడం మనలక్ష్యం కావాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడిక్కడ చెప్పారు.

ఈ ప్రపంచంలో పుట్టడమంటే బాధలు అనుభవించడమేనన్న పురాతన సూక్తితో ఆయన ఏకీభవించలేదు.

కరోల్‌బాగ్‌లోని దక్షిణ భారత సంఘం తన గౌరవార్థం జరిగిన విందులో కామరాజ్ ప్రసంగిస్తూ ప్రజలకు సరైన జీవనాధారం చూపిస్తే వారి బాధలు చాలవరకు తొలగించవచ్చునన్నారు.

కాకతీయ మెడికల్ కాలేజికి రు. 6.75 లక్షలు

మంజూరుచేయడానికి తెలంగాణా ప్రాంతీయ సంఘం నిర్ణయం

వరంగల్లు, ఫిబ్రవరి 28—కాకతీయ మెడికల్ కాలేజికి తెలంగాణా ప్రాంతీయ సంఘం 6.75 లక్షల రూపాయలను మంజూరుచేసింది. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన ప్రాంతీయ అభివృద్ధి ఉపసంఘం సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు.

కాలేజి అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించే నిమిత్తం ఉపసంఘం సభ్యులు ఇటీవల ఈ కాలేజిని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ వైద్య విద్యా సంఘం సభ్యుడు ఒకరు కాలేజిని సందర్శించడానికి వచ్చిన ఉప సంఘం సభ్యులను కలుసుకొని వరంగల్లు మెడికల్ కాలేజి అభివృద్ధికి ప్రాంతీయ సంఘం చేస్తున్న కృషిని అభినందించారు.

విద్యాప్రమాణాల పెంపుదలకు కృషి

హనుమకొండలో మంత్రి శ్రీ నరసింహారావు సూచన

వరంగల్లు, ఫిబ్రవరి 28—విద్యాశాఖలో విద్యాప్రమాణాలను పెంచి వారిని యోగ్యులుగా తీర్చిదిద్దేవిధంగా విద్యావిధానాలను రూపొందించాలని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి శ్రీ వి. వి. నరసింహారావు ఇటీవల హనుమకొండలోని ప్రభుత్వ మర్రి పర్వత హైస్కూల్ వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ సూచించారు. వివిధ రంగాలలో ప్రతిభను గడించిన స్థానీయ భాషా వంటి విజ్ఞానవేత్తలు దేశప్రగతికి ఎంతో అవసరమని ఆయన అన్నారు.

ప్రతి జిల్లాలోను జిల్లా స్థాయిలో ఒక ప్రత్యేక విద్యాసంస్థనెలకొల్పాలని, దీనిలో విద్యాబోధన హయర్ సెకండరీ దశలో వుండాలని అన్నారు. యోగ్యులయిన విద్యార్థులకు ఈ విద్యాసంస్థలలో ప్రవేశం కల్పించి వీరిని విజ్ఞానవేత్తలు, పరిపాలకులు, విద్యావేత్తలు, రాజకీయవేత్తలుగా అన్ని రంగాలలోను శ్రద్ధావంతులుగా శిక్షణ నివ్వాలని అన్నారు. ఈ విద్యా సంస్థలలో ప్రవేశం యోగ్యతా ప్రాతిపదికపై జరగాలని అన్నారు. ఈ విధంగా అన్ని జిల్లాలలోను ఒక ప్రత్యేక విద్యా సంస్థను నెలకొల్పినట్లయితే దేశ ప్రగతి సాధనకు యోగ్యులయిన విద్యావేత్తలను తయారుచేయవచ్చునని అన్నారు.

ఉత్పత్తి అభివృద్ధి పథకాలకు అధిక ప్రాధాన్యం

ఏలూరు సభలో ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, ఫిబ్రవరి 27—స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ అతిథి గృహానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి నేటి మధ్యాహ్నం ప్రారంభోత్సవం చేశారు. ముఖ్యమంత్రికి జిల్లా పరిషత్ చైర్మన్ స్వాగతం చెప్పారు. జిల్లాలో అతివృష్టి, అనావృష్టి పరిస్థితులను వివరిస్తూ, ఈ పరిస్థితుల విచారణకు తగు చర్యలను తీసుకొనవలసిందిగా కోరుతూ ముఖ్యమంత్రికి ఒక వినతి పత్రాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ సమర్పించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సభలో ప్రసంగిస్తూ అన్ని రాష్ట్రాలలోను ఈ సంవత్సరం ఇదే విధమయిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం ఈ విషయమై సాధ్యమైనంత కృషిచేస్తున్నదని అన్నారు. ప్రస్తుత పరిస్థితులవల్ల రాష్ట్రంలో ఉత్పత్తి అభివృద్ధి పథకాలకు అధిక ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని అన్నారు.

వివిధ రంగాలలో అధికోత్పత్తి సాధన

పరిపాలనా యంత్రాంగం కృషిచేయాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉద్బోధ

ప్రసాదంపాడువద్ద సహకార రైసుమిల్లుకు ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఫిబ్రవరి 27—

అన్ని రంగాలలోను అధికోత్పత్తి లక్ష్యసాధనకు పరిపాలనా యంత్రాంగం కృషిచేయాలేగాని, కాగితాల కట్టలు గుట్టలుగా పెంచుకొంటూ, ఆ గుమస్తా బదిలీ, ఈ అధికారి ప్రొమోషన్ సమస్యలతో సమయమంతా గడపరాదని ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి నేడు పేర్కొన్నారు.

ఇక్కడకు అయిదుమైళ్ళ దూరంలో ప్రసాదంపాడువద్ద కృష్ణా జిల్లాలో ప్రథమ సహకార రైసు మిల్లుకు ముఖ్యమంత్రి నేటి సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శాసన మండలి చైర్మన్ శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.

కృష్ణాజిల్లా సహకార మార్కెటింగ్ సంఘం అధ్యక్షులు శ్రీ వల్లూరు కేశవరావు స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ పరిపాలనా యంత్రాంగంలో లోపాలను, లక్ష్య రహితమైన నడవడిని ఆయన ప్రస్తావించి, ఏ రంగంలోనైనా ఎంతమేరకు తమ చర్యలు అధికోత్పత్తికి దోహదం చేయగలవనే దృక్పథంతో వ్యవహరించాలని, అప్పుడే దేశంస్వయంపోషక స్థితిని అందుకొని సౌభాగ్యవంతం కాగలదని అన్నారు. ఉపన్యాసాలవలన అధికోత్పత్తి సాధ్యపడదని, కార్యాచరణమాత్రమే సత్ఫలితాలను చేకూర్చగలదని అన్నారు.

సహకారఉద్యమం వ్యాప్తి చెందవలసిన అవశ్యకతను ముఖ్యమంత్రి వివరిస్తూ ఒక హీన వర్గాల జీవన ప్రమాణాల పెంపుదలకు దోహదకరమైన పథకాలను, ప్రణాళికలను, నదుపాయాలను, వనరులను, సాధన సంపత్తిని సమకూర్చాలని అన్నారు.

ఆహార రంగంలో ఉత్పత్తుల పరిశ్రమపై ప్రభుత్వ ఆధిపత్యం అధిక్యతా స్థానం ప్రభుత్వానికి వుండాలనే భువనేశ్వర్ కాంగ్రెసు తీర్మానం మేరకు సహకార రైస్‌మిల్లుల స్థాపనకు కృషి జరుగుతున్నదని, రాష్ట్రంలో 112 మిల్లులు మంజూరు అయినవని అన్నారు.

సహకార రంగంలో లోపాలు తొలగిపోవలెనని, సంస్థను సక్రమంగా నిర్వహించాలని అప్పుడే ఆశించిన పరితాలు చేకూరగలవని అన్నారు.

ఆహార రంగంలో స్వయం సమృద్ధి సాధనావశ్యకతను శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరిస్తూ వచ్చే మూడు నాలుగేళ్ళలో సత్ఫలితాలు చేకూరగలవనే ఆశాభావం వ్యక్తం పరిచారు.

దేశ దేశాలలోను "బిచ్చమడిగే" పరిస్థితి ఆయన నిరసిస్తూ, కోటి టన్నుల గోధుమను అమెరికాలో కొనుగోలుచేయడానికి 360 కోట్ల రూపాయలు వ్యయంకాగలదని, దానిని దేశీయ ద్వారా దిగుమతి చేసుకొనేందుకు 60 కోట్ల రూపాయలు నిరోధ మారక ద్రవ్యం అవసరమని అన్నారు.

ఉత్పత్తిదారుల, వినియోగదారుల సహకార సంఘాల ఏర్పాటుకు శ్రీ బ్రహ్మయ్యగారు చేసిన సూచన ప్రస్తావించి, జపాన్‌లో సహకార సంఘాలు ఎంతో సమర్థంగా పని చేస్తున్నట్టు విన్నానని అన్నారు. లోగడ ప్రకాశంగారు వాటిని ఏర్పాటు చేయాలని సూచించారని, అయితే అది తగిన అడుగు కాదని అన్నారు. ముఖ్యమంత్రి అభిప్రాయం దుముఖంగా వ్యక్తపరచినప్పటికి స్పష్టంగా దానిపై తనదృక్పథం వివరించలేదు.

ద్రవ్యోల్బణం వత్తిడిని తట్టుకొనడాన్ని అధికోత్పత్తి ఒక్కటే నమస్కార మార్గమని అన్నారు. అందుచేత మొత్తం కృషిని అధికోత్పత్తి సాధనవైపుకు మళ్ళించాలని అన్నారు.

ఇంతకు పూర్వం శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య మాట్లాడుతూ సహకార రంగంలో నూటికి తొంబైపాళ్ళు దుర్వినియోగం జరుగుతుందనే విమర్శవున్నది. అయితే పదివంతులు మాత్రమే వుంటే వుండవచ్చునని అన్నారు. ఈ లోపం కూడా తొలగించుకొనవలసినదిగా ఆయన విజ్ఞప్తిచేశారు.

విమర్శలు చేయడం అధికమవుతున్న దోరణిని ఆయన నిరసిస్తూ, జర్మన్, జపాన్ దేశాలు యుద్ధశిథిలత్వంనుంచి బయటపడి, ఎంతో అభివృద్ధిని సాధించిన విషయం ప్రస్త

అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చ ప్రారంభం

ప్రభుత్వవిధానాలపై శ్రీ పిల్లలమర్రి విమర్శ

మద్యనిషేధం రద్దుచేయాలని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 23—

రాష్ట్రంలో ఎన్ జి ఓ ల కోర్కెలు పరిష్కరించడానికి మద్యనిషేధాన్ని రద్దుపరచాలని పతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు

వివిధ విషయాలలో ప్రభుత్వం అలసత్వాన్ని ఆయన నిశితంగా విమర్శించడంతో బడ్జెట్‌పై అయిదు రోజుల సాధారణ చర్చ శాసనసభలో నేడు ప్రారంభమైంది

రాష్ట్రంలో అధికార భాషగా తెలుగును వినియోగించడానికి సమర్థమైన పథకాన్ని రూపొందించడానికి ఉన్నత స్థాయి సంఘం ఏర్పాటుచేయాలని ఆయన కోరారు.

చల్లపల్లి పంచదార మిల్లు

చెరకు ఉత్పత్తి దారులకు 'చల్లపల్లి షుగర్స్"వారు బకాయిపడిన 30 లక్షల రూపాయల విషయం వినతి పత్రంద్వారా తెలియజేసినా, ముఖ్యమంత్రి ముఖావంకహించడం సమంజసంగా లేదని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు.

తన సహచరుణ్ణి ఇరుకున పెట్టడం ఇష్టంలేక ముఖ్యమంత్రి మౌనం వహిస్తున్నారా అని ప్రశ్నించారు.

అంతలో ముఖ్యమంత్రి జోక్యంకలగచేసికొని బకాయిలు వసూలు విషయంలోకల స్టేఆర్డరు రద్దయిందని తనకు తెలిసినంతవరకు చాలామంది విషయంలో బకాయిలు చెల్లించడం జరిగిందని చెప్పారు.

మీ సమాధానం రికార్డులు, నివేదికల ననుసరించి అది కావచ్చు. వాస్తవ విషయాలు వేరుగా ఉన్నాయని శ్రీ పిల్లలమర్రి అన్నారు.

నేడు చర్చలో పాల్గొన్న కాంగ్రెస్ సభ్యులు కూడా ఎన్. జి ఓ.ల కోర్కెలను తీర్చవలసిందిగా చెప్పారు.

ప్రస్తుతం ఉన్న విధంగా ప్రభుత్వం తన విధానాలను కొనసాగిస్తే సోషలిజాన్ని సాధించలేదని శ్రీ పిల్లలమర్రి అన్నారు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ సూచించిన విధంగా వినియోగదారుల పరిశ్రమలను జాతీయం చేయాలన్నారు.

తిరువూరు పట్టణంలో నీటికొరత కలదని శ్రీ పేట బావయ్య చెప్పారు.

మంత్రులస్థాయి సమావేశానికి భారత ప్రతినిధులు

నేడే రావల్పిండి ప్రయాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23— తాష్కెంటు ఒప్పందంలో ప్రతిపాదించబడిన లక్ష్యాల సాధనకు తమ చర్చలు మరింతగా తోడ్పడగల వన్న ఆశాభావంతో ఇండో-పాక్ మంత్రుల స్థాయి సమావేశంలో పాల్గొనడానికై భారత ఎతిఎదివర్గం రేపు ఇక్కడ నుంచి బయలుదేరి వడుతున్నది.

తాష్కెంట్ ఒప్పందం మేరకు జరుగుతున్న ఈ కొటినమావేశానికి ఎజెండా ఏదీ లేదు కానందున ఏ అంశాలపై మొదట పరిశీలన జరపాలి అన్న విషయాన్ని నిర్ణయించడానికి ఈ ప్రతినిధివర్గాలకు అవకాశం కలుగుతున్నది

అయితే కాశ్మీర్ విషయంలో ఇండియా తన వైఖరిని స్పష్టంగా వివరించేటట్టు చేయడానికిగాను కిట్టో నాయకత్వాన ఈ చర్చలలో పాలొనే ప్రతినిధివర్గం కాశ్మీర్ సమస్యను ప్రస్తావించవచ్చని విశ్వసనీయవర్గాలవారు భావిస్తున్నారు

మానవసంక్షేమానికి శక్తియుక్తుల వినియోగం

విద్యార్థులకు రాష్ట్రపతి ఉద్బోధ

అలిఘర్, ఫిబ్రవరి 28— విద్యార్థులు తమ విజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని కులమత ప్రసక్తి లేకుండా మానవాళి సంక్షేమానికి వినియోగించడానికై దీక్ష పూనాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్బోధించారు

అలిఘర్ ముస్లిం యూనివర్సిటీలో నిన్న స్నాతకోత్సవసందర్భంగా 10 వేల సంవత్సరాల క్రింత ప్రారంభమైన నాగరికత క్రమంగా వికసించి, ఏకప్రపంచ వ్యవస్థకు దారి తీసేవిధంగా ఫలించే దశకు వచ్చిందని, తన లక్ష్యాన్ని సన్నిహితం చేయడానికై కృషిచేసే బాధ్యత విద్యావంతులపై వున్నదని ఆయన ఉద్బోధించారు

ఈ స్నాతకోత్సవంలో రాష్ట్రపతికి గౌరవ పట్టం సమర్పించబడినది

రెండవ ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండు జట్టుచే రెండువికెట్లకు 32

347 పరుగులకు న్యూజిలాండ్ ఆలౌట్

క్రైస్ట్‌చర్చ్, న్యూజిలాండ్, ఫిబ్రవరి 28- ఇక్కడ నేడు ఇంగ్లాండు, న్యూజిలాండ్ జట్టులమధ్య జరిగిన మొదటి క్రికెట్‌టెస్ట్ మూడవరోజు పోటీలో ఆటముగిసేసరికి ఇంగ్లాండుజట్టు రెండవ ఇన్నింగ్స్‌లో రెండు వికెట్ల నష్టానికి 32 పరుగులను స్కోరు చేసింది.

ప్రథమంలో న్యూజిలాండ్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 347 పరుగులకు ఆలౌట్ అయింది. ఇంగ్లాండు మొదట ఇన్నింగ్స్‌లో 342 పరుగులను సాధించింది

స్కోరు వివరం ఇంగ్లాండుజట్టు మొదటి ఇన్నింగ్స్ 342 పరుగులు.

న్యూజిలాండ్ మొదటి ఇన్నింగ్స్ (మొన్న శనివారం ఆటలో మూడు వికెట్లకు 174 పరుగులు)

జి పి బట్లీ 23, క్లింట్టన్ 11 కాగ్గస్ 104, సింక్లెయిర్ 23 పోలార్డ్ 28 చాప్పే 15, బార్ట్‌లెట్ 0, పెటీ 55, మోట్జ్ 58 క్యూనిస్ 8, ఎక్స్‌ట్రా (బి-7 ఎల్ బి 13 ఎన్. బి01) 21 మొత్తం 347 పరుగులు

వికెట్ల పద్దం 1-39, 2 41, 3-112, 4-181, 5-202; 6-206, 7-237, 8-326, 9-344.

బౌలింగ్ ట్రూన్ 30-3-80-3 జోన్స్ 28-3 9-71-4. హిగ్స్ 30-6-51-3. అలెన్ 40-14-80-0. బాయ్‌కట్ 12-6-30-0, వర్సిట్ 3-0-14 0. ఇంగ్లాండు జట్టు-రెండవ ఇన్నింగ్స్ జి బాయ్‌కట్ 4 రన్సెస్ 20, ఎడ్రిక్ 2, కౌడ్రే 0, ఎక్స్ట్రాలు (బి-4, ఎన్. బి 2) 6. మొత్తం (రెండు వికెట్ల నష్టానికి) 32.

వికెట్ల పద్దం 1-18- 2 32 బౌలింగ్: మోట్జ్ 6 1 15 0 బార్ట్‌లెట్ 4 1-1 10 0, క్యూనిస్ 2-1 11

రష్యన్ కుక్కల రోదసీ యాత్ర

ఎప్పుడు ముగుస్తుందో ఇంకా తెలియదట

మాస్కో, ఫిబ్రవరి 28— రోదసిలోకి రష్యావంపిన రెండుకుక్కలు నిన్న రాత్రి ఇంకా యాత్రను కొనసాగిస్తున్నాయి.

అవి భూమిమీదకు తిరిగివస్తాయో, లేవో, వస్తే ఎప్పుడు కిందకు దిగుతాయో ఇంకా ఎట్టి సూచనలు కానరాలేదు.

రోదసీ వైద్యశాస్త్రపుణుడు అంతరిక్ష యాత్రికుడు శ్రీ జేరిస్ యెగొరోవ్ సోవియెట్ వార్తాసంస్థ టాస్ కిచ్చిన ఇంటర్వ్యూలో కిందటి మంగళవారం నాడు ప్రారంభమైన పనకాల రోదసీయాత్ర అసక్తిదాయకమైనదని, రోదసి జీవయాత్ర పరిశోధనకు ప్రయోజనదాయకమైనదని తెలిపారు.

ఈ పనకాలు ప్రయాణం చేస్తున్న కాస్మాస్-110 రోదసీనౌక నుంచి జంతువుల ఆరోగ్యం విషయాల గురించి అమితమైన భోగట్టా లభించినదని ఆయన అన్నారు.

ఈ రెండుకుక్కల రోదసీ యాత్ర మానవుని కంటె అధికదూరం ప్రయాణించడానికి జరిపిన సన్నాహమో, మానవుని చంద్రమండలానికి పంపడానికి ముందు అవసరమైన పరిశోధనలో భాగమో కావచ్చునని భావిస్తున్నారు.

ఇండియాకు 72 లారీల విరాళం

ఇటలీ ప్రజల వితరణ

వాటికన్ సిటీ, ఫిబ్రవరి23—ఇండియాలో ఆహార ధాన్యాల రవాణాకు వినియోగించే నిమిత్తం ఇటలీ ప్రజలు 72 లారీలను, ట్రక్కులను విరాళంగా అందజేశారు.

ఈ లారీలను ఇక్కడ సెయింట్ పీటర్స్ కూడలిలో వుంచగా పోప్‌పాల్ సందర్శించి ఇటలీ ప్రజల వితరణను అభినందించారు.

ఇండియాలో ఆహార సంక్షోభం నివారణకు ఇటలీ ప్రజలు ఇంతవరకు నాలుగు కోట 50 లక్షల రూపాయల విరాళం అందజేశారు.

వాషింగ్టన్, ఫిబ్రవరి 27—బర్మా అరబ్ రిపబ్లిక్‌ను సందర్శించవలసిందిగా వచ్చిన అధికారపూర్వక ఆహ్వానాన్ని అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ అంగీకరించారు

మొత్తం 101 కోట్లమేరకు కొత్త పన్నుల సూచనలు

(1 వ పేజీ తరువాయి)

దీనిలో రాష్ట్రాల వాటా 10.07 కోట్ల రూపాయలని, కేంద్రానికి రాగల నికర ఆదాయం 42 79 కోట్ల రూపాయలని అన్నారు.

వ్యక్తిగతమైన పన్నులలో మార్పులు ఫలితంగా 22 14 కోట్లు ఆదాయం రాగలదన్నారు.

దినిదెంటు పన్ను, సర్‌టాక్సు, బోనస్ మినహాయింపుల అనంతరం కార్పొరేట్ పన్నుల వల్ల నికరాదాయం 36 70 కోట్ల రూపాయలుండగలదు.

బడ్జెట్‌లో పన్నుల ప్రతిపాదనల వల్ల మొత్తం ఆదాయం 101 52 కోట్ల రూపాయలుండగలదు.

ప్రస్తుత పన్నుల స్థాయిపై మొత్తం తేడా 117 కోట్ల రూపాయల నుంచి 25 కోట్ల రూపాయలకు తగ్గగలదు.

అంతర్‌రాష్ట్రీయ వాణిజ్యంలో ప్రత్యేక ప్రాముఖ్యం గలవిగా ప్రకటించిన సరకులపై నేస్టాక్సు పరిమితిని బట్టి ఒకటవ తేదీనుంచి నూటికి రెండు వంతులనుంచి మూడు వంతులకు పెంచాలని సంకల్పించారు.

వచ్చే ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలకు అదనంగా 7.5 కోట్ల రూపాయలు ఆదాయం రాగలదని భావిస్తున్నారు.

ప్రతిపాదనలు: మంత్రి ప్రసంగం

కొత్త పన్నుల ప్రతిపాదనలను సరళంగా ప్రతిపాదిస్తూ ఆర్థికమంత్రి ఈ విధంగా వివరించారు.

"లోగడచేసిన వివరణ దృష్ట్యా రివిన్యూ పెట్టుబడి ఖర్చులను తగ్గించడం అన్న సాధారణ ప్రక్రియల ద్వారా బడ్జెటులోటును తగ్గించడానికి ప్రయత్నించానన్న విషయాన్ని సభ్యులు అవగాహన చేసుకొనివుంటారు రివిన్యూ ఖర్చును అదుపు చేయడానికి ప్రయత్నం జరిగింది. అయితే అత్యవసరమైన, అధికోత్పత్తి సాధకమైన అవసరాలకు తగు కేటాయింపులు జరపడం అవసరం వ్యవసాయం మొదలైనవాటికి ఈ సూత్రం వర్తిస్తుంది. ఈ దృష్టికోణే ప్రణాళికా పెట్టుబడులనుకూడా కనీసస్థాయికి తేవడం జరిగింది. అయితే ఈ కేటాయింపులను ఇంకా తగ్గిస్తే వ్యవసాయాభివృద్ధి కుంటువడి ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది.

అందువల్ల అనివార్యమైన లోటును అదనపు వనరులను సమకూర్చుకొనడం ద్వారా భర్తీచేయడం అవసరమవుతున్నది. ప్రజలకు వీలైనంత తక్కువ ఇబ్బంది కలిగేవిధంగా, సరళంగా అదనపు వనరుల సేకరణకు ప్రయత్నించాను. ఈ ప్రతిపాదనలను ఈ కింద సవివరంగా పేర్కొంటున్నాను.

పరోక్ష పన్నులు

పరోక్ష పన్నులను గురించి ముందుగా ప్రస్తావించవలసిన. కస్టమ్సు సుంకాలను కొద్ది నెలల క్రితమే పెంచడం జరిగినందున వాటిని హెచ్చించ దలచుకొనలేదు. కేవలం ఆదాయం పెంచాలన్న దృష్టితోనేకాక, వాడకాన్ని పరిమితంచేసే దృష్టితో కొన్ని వస్తువులపై ఎక్సైజు డ్యూటీలను పెంచదలచాను అయితే ప్రజలకు ఎక్కువగా ఇష్టంగల, ఎగుమతుల హెచ్చింపులకు దోహదకరంగా వుండే సందర్భాలలో మాత్రమే ఈ హెచ్చింపులను సంకల్పించాను కళ్లద్దాలను శుద్ధిచేయడంలో ఉపయోగించే పదార్థాలు, గాయాలు మొదలైనవాటిని కడగడానికి ఉపయోగించే రసాయన ద్రవ్యాలపై తొలిసారిగా ఈసారి పన్ను విధింపు జరిగింది.

పంచదారపై ఎక్సైజు పన్ను క్వింటాల్‌కు 28.65 నుంచి 37 రూపాయలవరకు పెంచడం జరుగుతుంది. దీనికి అనుగుణంగా ఖండసారీ చక్కెరపై కూడ పన్ను హెచ్చింపు జరుగుతుంది ఈరెండుమార్పుల ఫలితంగా 21 93 కోట్లు అదనపు ఆదాయం లభించవచ్చునని అంచనా వేయబడింది ఈ పన్నుభారం వినియోగదారులపైకి బదిలీ కాయబడిందని భావించిన, కిలో పంచదార వర 8 నుంచి 9 పైసల వరకు పెరుగుతుంది. అయితే గిరాకీకి తగినంతగా సప్లయి వున్నందున ఈ అదనపుపన్ను భారం చూస్తూ వినియోగదారులకే బదిలీచేయడం జరుగక పోవచ్చునని భావించడానికి అవకాశం వున్నది

సిగరెట్లపై పన్ను

చుట్టలు, సిగరెట్లపైనా, సిగరెట్లు హుక్కాద్రవ్యాల ఉత్పత్తికి ఉద్దేశించిన ముడిపొగాకుపైనా డ్యూటీని 25 నుంచి 30 శాతం వరకు పెంచడం జరుగుతుంది ఈ హెచ్చింపు ఫలితంగా 9 01 కోట్లమేరకు అదనపు ఆదాయం లభిస్తుంది. దీని ఫలితంగా ఖరీదైన సిగరెట్టుపెట్టె ధరలో అయిదు పైసలు, చౌకరకం సిగరెట్ల పెట్టె ధర ఒకటి నుంచి రెండు పైసల వరకు పెరుగుతుంది.

డీసెల్ ఆయిల్

ఇతరత్రా పేర్కొనబడని అంటే లైట్ డీసెల్ ఆయిల్ మినహా మిగిలిన రకాల డీసెల్ ఆయిల్‌పై పన్నును కిలో లీటర్‌కు 60 రూపాయలు పెంచాలని సంకల్పించబడినది. డీసెల్ ఆయిల్ ధరను కూడా ఇతర పెట్రోలియం సరకులధరల స్థాయికి తేవడం ద్వారా అవాంఛనీయమైన కిత్తలికు అవకాశాన్ని తొలగించడానికి ప్రయత్నం జరిగింది ఈ మార్పు ఫలితంగా 5 35 కోట్ల అదనపు ఆదాయం వస్తుంది.

సన్ననూలు, వస్త్రాలపై పన్ను హెచ్చింపు

విదేశాలనుంచి దిగుమతి అయ్యే నూలులో తయారయ్యే వస్త్రాల వాడకాన్ని అదుపు చెయ్యడానికిగాను కొన్ని రకాలనూలు, వస్త్రాలపై పన్ను హెచ్చించదలచాను. అయితే మతక నూలుపై మాత్రం పన్ను హెచ్చింపు ఉండదు వస్త్రాల విషయంలో హెచ్చింపు ప్రాసెస్ అయిన వస్త్రాలపైన-అంటే మెర్సిరైజ్డ్, క్రింక్-ప్రూఫ్, అర్గండీ రకాల వస్త్రాలపై మాత్రం - జరుగుతుంది సన్న రకాల నూలుపై పన్ను హెచ్చింపువల్ల 7 23కోట్ల, వస్త్రాలపై పన్ను హెచ్చింపువల్ల 6 3 కోట్లు అదనపు ఆదాయం లభించగలదని భావించబడుతున్నది రేయాన్, సింథటిక్ నూలులపైకూడా ఈ హెచ్చింపులకు అనుగుణంగా పన్ను హెచ్చింపు జరుగుతున్నది దీని ఫలితంగా అదనపు ఆదాయం 50 లక్షలు వుంటుంది.

సోడియం సిలికేట్, కార్బన్‌డైయాక్సైడ్ వంటి కొన్ని సరకులపై ఎక్సయిజ్ సుంకాలను పెంచాలని, కాగితం అట్టలపై మినహాయింపులు తగ్గించాలని సంకల్పించారు

ఈ మూడింటివల్ల 1 46 కోట్ల రూపాయల మేరకు అదనపు ఆదాయం రాగలదని భావిస్తున్నారు.

కళ్ళద్దాలను శుద్ధిచేయడానికి ఉపయోగించే పదార్థాలపైన, సింథటిక్ డిటెర్జంట్స్‌పైన కొత్తగా విధించిన సుంకాలవల్ల 58 లక్షల రూపాయలు రాగలవని అన్నారు.

మోటారువాహనాల టైరులర్స్ తయారుచేసే చిన్న సంస్థలకు కొంగ తోడ్పడే నిమిత్తం ఇలాటి సంస్థలలో అయిదుగురికంటె హెచ్చుమంది పనిచేయనివాటిపై నూటికి అయిదువంతుల సుంకాన్ని రద్దు చేయాలని ఉద్దేశించారు.

ఎక్సయిజు సుంకాలలో తలపెట్టిన మార్పులవల్ల అదనంగా 52 96 కోట్ల రూపాయల ఆదాయం లభించాలని దీనిలో రాష్ట్రాలవాటా 10 07కోట్ల రూపాయలు పోగా కేంద్రానికి 42 79 కోట్లు మిగులగలదు.

ప్రత్యక్ష పన్నుల ప్రతిపాదనలను గురించి ఆర్థిక మంత్రి ఇలా వివరించారు

వ్యక్తిగత పన్నుల రంగంలో పన్నులకు సరికాని ఆదాయ పరిమితిని మరి 700 రూపాయలు పెంచవున్నట్టు ఆయన చెప్పారు

అలాగే వ్యక్తులకు, అవిభక్తహిందూ కుటుంబాలకు ప్రస్తుతం అమలులో వున్న పన్నుల మినహాయింపు సౌకర్యాన్ని మరి అయిదు వందల రూపాయలకు పెంచవున్నట్టు ఆయన తెలిపారు.

దీనివల్ల వ్యక్తుల విషయంలో పన్ను నుంచి మినహాయించే మొత్తం మూడు వేల రూపాయల నుంచి 3500 రూపాయలకు, అవివాహితుల విషయంలో దీనిని రెండు వేల రూపాయలనుంచి 2500 రూపాయలకు, ఒకరికంటె హెచ్చు పిల్లలుగల వివాహితుల విషయంలో ఇది 4 300 నుంచి 4,800 రూపాయలకు పెరుగుతుంది

ఈ చర్యవల్ల ఆదాయం 7 5 కోట్ల రూపాయలు తగ్గగలదన్నారు.

యాన్యుటీ డిపాజిట్ల పరిమితినికూడా 15 వేల రూపాయలనుంచి 25 వేల రూపాయలకు పెంచవలెనని సంకల్పించినట్టు ఆర్థికమంత్రి చెప్పారు.

దీనివల్ల యాన్యుటీ డిపాజిట్ చేసేవారి సంఖ్య 1,76 000 నుంచి 80 వేలకు తగ్గగలదన్నారు.

పోతే నాన్‌కార్పొరేట్ రంగంలోవ్యక్తులు సంపాదించిన ఆదాయంపైన, సంపాదించబడి వచ్చిన ఆదాయంపైన గల ఆదాయపన్నుపైన, సరీఛార్జిపైనమొత్తంమీద కూటికి ఇవ్వవలసిన ప్రస్తుత సరీఛార్జి విధించాలని తాను సంకల్పించినట్టు చెప్పారు

ఈ అదనపు సరీఛార్జివల్ల 25 కోట్ల రూపాయలు ఆదాయంరాగలదని భావిస్తున్నానన్నారు

వ్యయంపై పన్నును రద్దుచేయాలని తాను సంకల్పించినట్టు ఆర్థికమంత్రి ప్రకటించారు

పరిపాలనా సౌలభ్యందృష్ట్యా ఇందు కింద ఆదాయపన్నుపరిధిలోకి వచ్చే వ్యక్తులకు ఆదాయపు పన్నులవల్ల ఆదాయం లభించడం అన్నది 60 లక్షలు మాత్రమే లభిస్తుందని అన్నారు అయితే ఇది ప్రభుత్వం త్రమకు లగిన ఫలితం కాదన్నారు.

ఆర్థిక కారణాలు దృష్ట్యాచూస్తే ఆదాయం పన్ను స్థానే వ్యయంపై పన్నును విధించడం ఏర్పాటైన సూత్రమని తాను అంగీకరిస్తానని, దీనివల్ల పొదుపు చేయాలన్న ఆసక్తి పెరగగలదని అన్నారు.

అయితే ప్రస్తుత దశలో దానిని తగు విధంగా అమలు జరపడం సాధ్యం కాదన్నారు.

ఎస్టేటు సుంకం రేట్లతో సన్నిహితంగా తీసుకువచ్చే నిమిత్తం బహుమతులపై పన్నుల రేట్లను సవరించాలని తాను సంకల్పించినట్టు కూడా శ్రీ చౌదురి చెప్పారు.

ఈ చర్యతో వివిధ రకాలబహుమతులపై పన్నుల రేట్లు తగ్గగలవన్నారు.

ఈ పన్ను మినహాయింపు వర్తించే మొత్తాన్ని అయిదు వేల రూపాయల నుంచి పది వేల రూపాయలకు పెంచాలని తలపెట్టామన్నారు

పోతే నాన్‌కార్పొరేట్ రంగంలోవ్యక్తులు సంపాదించిన ఆదాయంపైన, సంపాదించబడి వచ్చిన ఆదాయంపైన గల ఆదాయపన్నుపైన, సరీఛార్జిపైనమొత్తంమీద కూటికి ఇవ్వవలసిన ప్రస్తుత సరీఛార్జి విధించాలని తాను సంకల్పించినట్టు చెప్పారు

ఈ అదనపు సరీఛార్జివల్ల 25 కోట్ల రూపాయలు ఆదాయంరాగలదని భావిస్తున్నానన్నారు

వ్యయంపై పన్నును రద్దుచేయాలని తాను సంకల్పించినట్టు ఆర్థికమంత్రి ప్రకటించారు

పరిపాలనా సౌలభ్యందృష్ట్యా ఇందు కింద ఆదాయపన్నుపరిధిలోకి వచ్చే వ్యక్తులకు ఆదాయపు పన్నులవల్ల ఆదాయం లభించడం అన్నది 60 లక్షలు మాత్రమే లభిస్తుందని అన్నారు అయితే ఇది ప్రభుత్వం త్రమకు లగిన ఫలితం కాదన్నారు.

ఆర్థిక కారణాలు దృష్ట్యాచూస్తే ఆదాయం పన్ను స్థానే వ్యయంపై పన్నును విధించడం ఏర్పాటైన సూత్రమని తాను అంగీకరిస్తానని, దీనివల్ల పొదుపు చేయాలన్న ఆసక్తి పెరగగలదని అన్నారు.

అయితే ప్రస్తుత దశలో దానిని తగు విధంగా అమలు జరపడం సాధ్యం కాదన్నారు.

ఎస్టేటు సుంకం రేట్లతో సన్నిహితంగా తీసుకువచ్చే నిమిత్తం బహుమతులపై పన్నుల రేట్లను సవరించాలని తాను సంకల్పించినట్టు కూడా శ్రీ చౌదురి చెప్పారు.

ఈ చర్యతో వివిధ రకాలబహుమతులపై పన్నుల రేట్లు తగ్గగలవన్నారు.

ఈ పన్ను మినహాయింపు వర్తించే మొత్తాన్ని అయిదు వేల రూపాయల నుంచి పది వేల రూపాయలకు పెంచాలని తలపెట్టామన్నారు

పోతే నాన్‌కార్పొరేట్ రంగంలోవ్యక్తులు సంపాదించిన ఆదాయంపైన, సంపాదించబడి వచ్చిన ఆదాయంపైన గల ఆదాయపన్నుపైన, సరీఛార్జిపైనమొత్తంమీద కూటికి ఇవ్వవలసిన ప్రస్తుత సరీఛార్జి విధించాలని తాను సంకల్పించినట్టు చెప్పారు

ఈ అదనపు సరీఛార్జివల్ల 25 కోట్ల రూపాయలు ఆదాయంరాగలదని భావిస్తున్నానన్నారు

వ్యయంపై పన్నును రద్దుచేయాలని తాను సంకల్పించినట్టు ఆర్థికమంత్రి ప్రకటించారు

పరిపాలనా సౌలభ్యందృష్ట్యా ఇందు కింద ఆదాయపన్నుపరిధిలోకి వచ్చే వ్యక్తులకు ఆదాయపు పన్నులవల్ల ఆదాయం లభించడం అన్నది 60 లక్షలు మాత్రమే లభిస్తుందని అన్నారు అయితే ఇది ప్రభుత్వం త్రమకు లగిన ఫలితం కాదన్నారు.

ఆర్థిక కారణాలు దృష్ట్యాచూస్తే ఆదాయం పన్ను స్థానే వ్యయంపై పన్నును విధించడం ఏర్పాటైన సూత్రమని తాను అంగీకరిస్తానని, దీనివల్ల పొదుపు చేయాలన్న ఆసక్తి పెరగగలదని అన్నారు.

అయితే ప్రస్తుత దశలో దానిని తగు విధంగా అమలు జరపడం సాధ్యం కాదన్నారు.

ఎస్టేటు సుంకం రేట్లతో సన్నిహితంగా తీసుకువచ్చే నిమిత్తం బహుమతులపై పన్నుల రేట్లను సవరించాలని తాను సంకల్పించినట్టు కూడా శ్రీ చౌదురి చెప్పారు.

ఈ చర్యతో వివిధ రకాలబహుమతులపై పన్నుల రేట్లు తగ్గగలవన్నారు.

ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతకు, ధరల స్థిరీకరణకు చర్యలు

(1 వ పేజీ తరువాయి)

ద్వారా ఈ వ్యయానికి సొమ్ము సమకూర్చడం జరుగుతుంది ఋణాల చెల్లింపుకింద 370 కోట్లు పోగా మొత్తం 117 కోట్ల లోటు వుంటుంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇండో-పాకిస్తాన్ సంఘర్షణవలన 23 కోట్ల రూపాయల వ్యయంలో పెరుగుదల వచ్చినదని కేంద్ర ఆర్థికమంత్రి తెలిపారు.

కొన్ని రాష్ట్రాలు అసంతృప్తికరంగా ఆర్థిక వ్యవహారాలను నిర్వహిస్తున్న తీరుకు స్వస్తి చెప్పడానికి అనువుగా, ఆయా రాష్ట్రాలతోను ప్రణాళిక సంఘంతోను సత్వరం సంప్రతింపులు జరపడానికి అధిక ప్రాధాన్యం యివ్వడం జరగగలదని కేంద్ర ఆర్థికమంత్రి తెలిపారు.

ద్రవ్య వ్యవస్థకు ధరల విషయంలోను మరింత సుస్థిర పరిస్థితి కలుగజేయడానికి దోహదకరంగా, ఈ లక్ష్య సాధన ఆవశ్యకత దృష్ట్యాను కొత్త సంవత్సరం బడ్జెటు నాల్గవ ప్రణాళికకు శుభారంభం పలకవలసివుంటుంది అని అన్నారు

నాల్గవ ఫైనాన్స్ కమిషన్ సిఫారసుల ప్రాతిపదికపై రాష్ట్రాలకు రెవెన్యూ కాతాకింద అదనంగా 77 కోట్ల గ్రాంట్లకింద, ఎక్సైజ్ సుంకంలో వాటాకింద 67 కోట్ల యివ్వవలసివుంటుంది.

ఋణాల చెల్లింపుకింద అదనంగా 42 కోట్లు కేటాయించారు విస్తులవసరపడి పథకాలకింద అదనంగా 24 కోట్ల వ్యయం కాగలదు.

వివిధ సర్దుబాట పిదప వచ్చేసంవత్సరంలో రెవెన్యూ కాతాకింద 46 కోట్ల హెచ్చింపు వుండగలదు.

రెవెన్యూ కాతాలో ప్రణాళిక వ్యయం 36 కోట్లు తగ్గుతుంది.

పోలీసుల కింద 14 5 కోట్లు (ముఖ్యంగా సరిహద్దు భద్రతకు) జిమ ప్రాంతాల సహాయ కార్యక్రమాలకింద 11 5 కోట్లు గ్రాంటులు, కేంద్ర పాలిత ప్రాంతాలలో బడ్జెట్ లోటును పూడ్చడానికి అరు కోట్లు కేటాయించారు.

వచ్చే సంవత్సరం పోలీసుశాఖ మినహా పరిపాలన నిర్వహణకింద 99 కోట్ల వ్యయం కాగలదు ప్రస్తుత సంవత్సరంలో దానికింద 93 కోట్లు, కిందటి సంవత్సరం 83 కోట్లు వ్యయం అయినది.

విదేశ సహాయం

ఎయిడ్ ఇండియా క్లబ్‌ద్వారా గతంలో వచ్చినట్టు నాల్గవ ప్రణాళికకు ఆర్థిక సహాయం లభించగలదనే ఆశాభావం వ్యక్తపరచడం జరిగింది

వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో ఉత్పత్తి సాధనకు ప్రోత్సాహకర చర్యలు వున్నాయని, పొదుపుకు, ఇతరత్రా అనువైన వాతావరణం సృష్టించడానికి దోహదకరమైన ప్రతిపాదనలు వున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి అన్నారు.

ప్రభుత్వం వ్యయం తగ్గింపు చర్యలు

పరిపాలనా యంత్రాంగంపై వ్యయంలో పొదుపుకు అన్ని చర్యలు గైకొనాలని, దీర్ఘకాలిక అభివృద్ధి పథకాలలో నిర్వహణ వ్యయంలోకూడా ఇదే దృక్పథం అవసరమని కేంద్ర ఆర్థికమంత్రి తెలిపారు.

వచ్చే సంవత్సరం అరుకోట్ల రూపాయల పెంపుదలతో వచ్చే సంవత్సరం ఎన్నికల ఖర్చు 2 5 కోట్లు దూసాయలుకూడా చేరి ఉండన్నాడు.

రెవెన్యూ ఖాతా ఖర్చుల పెంపుదలలో 18 కోట్ల రూపాయల సబ్సిడీ సహాయ కార్యక్రమాలను మినహాయించినా మూడవ ప్రణాళికలోని పూర్తి అయిన పథకాలు చేరివుంటాయని సూచించారు.

ఈ కొద్ది పెంపుదల సహనాన్ని, పొదుపు విషయానికి తగిన ప్రయత్నాన్ని సూచిస్తుందన్నారు.

తప్పనిసరి పద్దులపై ఖర్చుపెంపుదల చేయడం కాక రక్షణవ్యయం, సరిహద్దుల సంరక్షణవంటివాటిపై పెంపుదల చేయవలసివుందని, ఇది పరిస్థితుల దృష్ట్యా ఖర్చు చేయాలని, అయితే ఇదితప్పదని భావించారని ఆయన అన్నారు.

పెట్టుబడి ఖాతాకింద విదేశీ ఋణాలు 460 కోట్లమేరకు ఉండగలవని, ప్రస్తుత సంవత్సరంలో ఇది 490కోట్ల రూపాయలుగా ఉందని ఆర్థిక మంత్రి సూచించారు. పి ఎల్ 480 పథకం కింద లభించే 270 కోట్లు ఇందులో చేరలేదు ప్రస్తుత సంవత్సరంలో వలెనే మార్కెట్ ఋణాలు 230 కోట్ల మేరకు ఉండగలవని అన్నారు. వచ్చే సంవత్సరం తిరిగి చెల్లించడం ఎక్కువగా ఉండనున్నందున నికరమైన మార్కెట్ ఋణాలు 86 కోట్ల మేరకు ఉండగలదని, ఇది ఈ సంవత్సరం దానికంటె 22 కోట్లు తక్కువ కాగలదని మంత్రి అన్నారు

అందువల్ల వచ్చేసంవత్సరం మార్కెట్ ఋణాల సేకరణలక్ష్యం, రిజర్వుబ్యాంకి అంచి చెప్పుకోతగిన ఎట్టి మద్దతులేకుండా నెరవేరగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు. వచ్చే సంవత్సరం స్థిరమైన మార్కెట్ ఋణసేకరణ కార్యక్రమం దృష్ట్యా అత్యవసర ఋణాల సేకరణను లుపుదలచేయడం మార్చినాటికి జరుగగలదన్నారు.

ఋణాల చెల్లింపు వడ్డీకింద లభించగల ఆదాయాన్ని చిల్లర ఋణాలు, డిపాజిట్ ఖాతాలు, 210 కోట్ల రెవెన్యూ మిగులును పరిగణనలోకి తీసుకున్న తరువాత వచ్చే సంవత్సరం దృక్పథంలోగల మొత్తం పెట్టుబడి బడ్జెట్ వనరులు ప్రణాళికాబద్ధమైన, ప్రణాళికేతరమైన 1335 కోట్ల రూపాయలమేరకు వుండగలవని సూచించారు.

పి ఎల్. 480 పథకంకింద సర్దుబాట్లు, ఋణాలు ఇవ్వడం మినహాయించిన తరువాత మొత్తం పెట్టుబడిలో చెప్పుకోదగిన తగ్గింపు ఈ ప్రస్తుత సంవత్సరంకన్నా గోచరించగల దన్నారు ఉన్న వనరుల ననుసరించి పరిమితులలో ఖర్చును పరిమితం చేయడం సాధ్యం కావన్నారు.

ఋణాల చెల్లింపులో పెంపుదల కలదని, ఇది తప్పదని ఆయన అన్నారు. వచ్చే సంవత్సరంలో చెల్లించవలసిన 314 కోట్లు ఈ సంవత్సరంతో పోల్చినప్పుడు 45 కోట్లు ఎక్కువ.

ఎరువులు, విత్తనాలు, తెగుళ్ళ నివారణ మందులు కొనడానికి ఎంపికి చేయడానికి అదనంగా 20 కోట్ల ఋణాలు ఇవ్వడానికి కావలసి వుందన్నారు.

దుర్భిక్ష ప్రాంతాలలో సహాయంగా 12 కోట్ల రూపాయల ఋణంగా యివ్వాలన్నారు.

ఆర్థిక సహాయ సంస్థలకుచేసే సహాయం 7 5 కోట్ల మేరకు ఎక్కువగా వుంటుంది

ప్రణాళికా పథకాలకు సంబంధించినవ

ఆయుర్వేదఫార్మశీలకు ఔషధద్రవ్యాలు

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా సరఫరాకు అయిదవ మహాసభ విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 28—

ఆయుర్వేద ఫార్మసీలవారికి కావలసిన ఔషధ ద్రవ్యాలను స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా ఇప్పించవలసినదిగా మొన్న గుంటూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద ఫార్మశీల సంఘం అయిదవ వార్షిక మహాసభలో ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

శ్రీ పుల్లావంతుల గౌరయ్య పంతులు ధన్వంతరి ప్రార్థనతో సభ ప్రారంభమైనది. శ్రీ దీవి రంగాచార్యులు జండా ప్రతిష్ఠావన చేశారు. శ్రీ శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి ఆహ్వాన సంఘం అధ్యక్షోపన్యాసం చదివారు. సభను శ్రీ వల్లూరు సుబ్బారావు ప్రారంభించారు.

పూర్వాధ్యక్షులు శ్రీ కవిరాజ మోహన్ సభకు అధ్యక్షత వహిస్తూ ఇంతవరకు సంఘం చేసిన కార్యక్రమాలను ఇకపై చేయవలసిన పనులు వివరించారు.

వార్షిక నివేదిక కార్యదర్శి శ్రీ కంఠం మెట్టు విష్ణువర్ధనరావు చదివారు.

సంఘం కొత్త నియమావళిని తయారు చేయడానికి శ్రీయుతులు శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి, రుద్రపాక విశ్వేశ్వరశర్మ, కంఠం మెట్టు విష్ణువర్ధనరావు, కవిరాజ మోహన్, కె. చలమయ్యచౌదరి, మూర్తి పూర్ణచంద్రరావును ఎన్నుకొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద ఫార్మశీల సంఘం, అసోసియేషన్ ఫార్మసీల సంఘాలను విలీనం చేయడానికి కృషి చేయవలెనని నిర్ణయించారు.

నూతన సంవత్సరానికి ఈ కింది వారిని కార్యనిర్వాహకులుగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు. శ్రీ ధన్వంతరి వెంకటసూర్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు, శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ రుద్రపాక విశ్వేశ్వరశర్మ, ప్రధాన కార్యదర్శి శ్రీ కంఠంమెట్టు విష్ణువర్ధనరావు, సహాయ కార్యదర్శులు: శ్రీ పుల్లావంతుల గౌరయ్యపంతులు, శ్రీ మూర్తి పూర్ణచంద్రరావు; సభ్యులు శ్రీయుతులు నంబూరు హనుమంతరావు, కవిరాజ మోహన్, గరిమెళ్ళ శర్మ, కె. చలమయ్యచౌదరి, వెంపటి కోటేశ్వరశాస్త్రి.

మధ్యాహ్నం ఫార్మశీల వైజ్ఞానిక సభ జరిగినది. శ్రీ కవిరాజ మోహన్ అధ్యక్షత వహించారు. శ్రీ ధన్వంతరి రఘూత్తమాచార్యులు సభను ప్రారంభించారు. శ్రీయుతులు వెంపటి కోటేశ్వరశాస్త్రి, నంబూరు హనుమంతరావు, రుద్రపాక విశ్వేశ్వరశర్మ, యలమంచిలి వెంకటనుబ్బారావు, అల్లం రామయ్య, అవనిగడ్డ నాగభూషణం, కె. చలమయ్యచౌదరి, ఆయుర్వేద ఔషధాలు తయారుచేయడంలో ఇబ్బందులు, సందేహాలు గురించి మాట్లాడారు.

ప్రసాదంపాడులో సహకార రైసు మిల్లుకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి 27 వ తేదీన ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

మత్స్య పరిశ్రమ అభివృద్ధికి 80 లక్షలు

వచ్చే సంవత్సరం ఖర్చు చేయనున్నట్టు సంగమేశ్వరంలో మంత్రి రామస్వామి వెల్లడి

దివిసీమలో బృహత్పథకం అమలుకు శ్రీ మండలి వెంకటకృష్ణరావు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, ఫిబ్రవరి 28—

మత్స్య పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ఈ సంవత్సరం రు 60 లక్షలు ఖర్చుపెడుతున్నదని, ఈ వ్యయం వచ్చే సంవత్సరానికి రు 80 లక్షలు కాగలదని మొన్న సంగమేశ్వరంలో దివిసీమ మత్స్య పారిశ్రామికుల మహాసభను ప్రారంభిస్తూ రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి వెల్లడించారు.

అవనిగడ్డ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ అన్నపరెడ్డి సత్యనారాయణ జాతీయ పతాక ప్రతిష్ఠిస్తూ మత్స్యపరిశ్రమ అభివృద్ధికి అనేక వరదలున్నా ప్రభుత్వం ఇప్పటివరకు ఎట్టిచర్యలు తీసికొనలేదని, మాస్టర్ ప్లాన్‌ను వెంటనే కాంక్రనుచేయించవలెనని కోరారు. దివిసీమ మత్స్యపారిశ్రామిక అభివృద్ధి సంఘంఅధ్యక్షులు శ్రీనాయుడు చంద్రయ్య, మత్స్యపారిశ్రామిక మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు శ్రీ పైకం రామయ్య, మత్స్య పారిశ్రామికుల సంఘం అధ్యక్షులు శ్రీ పక్కా సత్యనారాయణ మంత్రికి స్వాగతం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ మత్స్యపరిశ్రమ అభివృద్ధి సంఘ సభ్యులు, జిల్లాపరిషత్ వైస్-చైర్మన్ శ్రీ మండలి వెంకట కృష్ణారావు సభకు అధ్యక్షత వహిస్తూ కృష్ణానది ముఖద్వారంలో మూడు దీవులు, 20 మైళ్ళ సముద్రతీరం, 80 మైళ్ళ కృష్ణానది పాయలు, రెండువేల ఎకరాల విస్తీర్ణం గల అయిదు వందల చెరువులు కలిగి వున్న దివిసీమలో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి మహత్తర అవకాశాలు వున్నాయని, 40 గ్రామాలలో 20 వేలమంది మత్స్య పారిశ్రామికులు వున్నారని, వారి జీవనోపాధిని పెంపొందించడానికి మత్స్య పరిశ్రమను అభివృద్ధిపరచవలసివున్నదని వివరించారు. ఈ ప్రాంతంలో 12 లక్షల విలువగల రెండువేల మెట్రిక్ టన్నుల చేపలను రాయలసీమ, తెలంగాణా మధ్యప్రదేశ్ ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారని. ఉభయ గోదావరులు, గుంటూరు జిల్లాలనుంచి వచ్చి చేపలు ఎగుమతి చేసే సీజనులో సంగమేశ్వరం, సార్లగొంది నాయగుంట, ఎలిసబెత్‌పేట ప్రాంతాలలో పాకలు వేసుకొని వందలాది జాలర్లు చేపలు పట్టుకుంటున్నారని. ఈ ప్రాంతాన్ని సర్వేచేసి మత్స్యపరిశ్రమ అభివృద్ధికి అవకాశాలున్నట్టు తెలుసుకొని, అయిదు సంవత్సరాలలో రు 62 లక్షలు ఖర్చుపెట్టి మూడు రెట్లుగా మత్స్యపరిశ్రమ అభివృద్ధిచేయడానికి మాస్టరు ప్లాన్ తయారుచేయడం జరిగినదని, ఈస్కీమ్‌ను వెంటనే కాంక్షన్ చేయించవలెనని ఆయన అభ్యర్థించారు.

బృహత్పథకం సత్వర మంజూరుకు మంత్రి శ్రీ రామసామి హామీఇస్తూ, చేపలు ఎగుమతి చేయడానికి రోడ్లు, నిల్వచేయడానికి శీతల గిడ్డంగులు ఏర్పాటు చేస్తున్నామని, అధునిక పద్ధతులలో చేపలుపట్టడానికి శిక్షణ ఇస్తున్నామని, నైలాన్‌వలలను సరఫరా చేస్తున్నామని తెలియజేశారు. అందుకు సమైక్యంగా ఆ ప్లాన్ అమలుపరచడానికి సహకరించవలసిందిగా మంత్రి విజ్ఞప్తి చేశారు.

శ్రీ కొక్కిలగడ్డ జగన్నాథం స్వాగత పత్రం చదివారు. శ్రీ పక్కా సత్యనారాయణ అభినందనలు తెలిపారు.

శ్రీ మల్లాడి స్వామి సభకు అధ్యక్షత వహించారు. సభలో శ్రీయుతులు కొవనాటి వెంకటరత్నం, బొడ్డు మీర్రాజు, పినపోతు సూర్యనారాయణ ప్రభృతులు ఉపన్యసించారు.

సుమారు వెయ్యి మంది జనాభా కలిగి, రెండు వందల మంది పిల్లలు కలిగిన కొత్త కాకినాడ మత్స్య పారిశ్రామికులకు మంచి నీరు, ప్రాథమిక పాఠశాల వెంటనే ఏర్పాటుకు మునిసిపాలిటీ అధికారులు పూనుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

ఈ కింది వారిని తమ సంఘం కార్యనిర్వాహకులుగా ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. అధ్యక్షులు: శ్రీ చొక్కా సత్యం, ఉపాధ్యక్షులు: శ్రీ అర్జిల్ల సత్తిరాజు, కార్యదర్శి: శ్రీ మైలపల్లిఅప్పల నరసయ్య,సహాయకార్యదర్శి: శ్రీ బదే అప్పారావు, కోశాధికారి: శ్రీ చొక్కా కాశయ్య.

వాడపాలెంలో అగ్నిప్రమాదం

8 గృహాలు పరశురామప్రతి

అంబాజీపేట, ఫిబ్రవరి 28— తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట తాలూకా వాడపాలెంలో 21 వ తేదీ మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో ఎనిమిది ఇళ్లు దగ్ధమయాయి. రెండు పుట్ల ధాన్యం కాలిపోయింది. అమలాపురం ఫైర్ స్టేషన్ ఆఫీసర్ శ్రీ జె. వి. వెంకటరాజు, తమ సిబ్బందితో వెళ్ళి, మంటలను అదుపుకోకితెచ్చారు. సర్పంచ్ శ్రీ బండారు పెదవెంకయ్య, బాధితుల పునరావాసానికి సహాయ పడుతున్నారు. సుమారు ఆరువేల రూపాయల మేరకు ఆస్తి నష్టం కలిగినట్టు అధికారుల అంచనా.

ఏలూరు, ఫిబ్రవరి 28—జెయిళ్ళలో నిర్బంధించిన డిటెన్యూల కోర్కెలను సమర్థిస్తూ డిటెన్షన్ చట్టం రద్దు కోరుతూ నిన్న ఇక్కడ రెండవ టౌన్ పోలీసు స్టేషన్ ఎదుట 37 మంది సత్యాగ్రహులు, నిరాహార దీక్ష వహించారు. వీరిలో వివిధ ఫ్రెడ్ యూనియన్‌లకు, వివిధ గ్రామాలకు చెందినవారు, స్త్రీలు ఉన్నారు.

గుంటూరు జిల్లాలో బంగారం బాండ్లు

బాపట్ల తాలూకాకు అగ్రస్థానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, ఫిబ్రవరి 28—బంగారపు బాండ్లకు బంగారం ఇవ్వడంలో గుంటూరు జిలాలోని ఒంగోలు డివిజన్‌లో బాపట్ల తాలూకా 10,500 గ్రాములకుగాను బాపట్ల తాలూకా అరువేల గ్రాములు బంగారాన్ని ఇచ్చిజిల్లాలో ప్రథమ స్థానం వహించినట్టు ఒంగోలు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ జి. వెంకటరెడ్డి మొన్న "ఆంధ్రజ్యోతి" విలేకరికి చెప్పారు.

తమ వద్ద బంగారం కొనుగోలు చేసుకునేదానికి రు 17 వేల నగదు ఉన్నదని. ఇది కూడా చేరిస్తే ఒంగోలు డివిజన్ జిల్లాలో ప్రథమస్థానం ఆక్రమించగలదని శ్రీ వెంకటరెడ్డి వివరిస్తూ, ఈ వసూళ్ళ కార్యక్రమంలో పనిచేసిన సమితి అధ్యక్షులు, ఉదారంగా బంగారాన్ని,డబ్బును ఇచ్చి దేశరక్షణ కృషికి తోడ్పడిన ప్రజలకు తమ అభివందనలు తెలియజేశారు.

చీరాలలో సంస్కృతీ సమితి వార్షికోత్సవం

చీరాల, ఫిబ్రవరి 28—ఇక్కడి సంస్కృతీసమితివేడవ వార్షికోత్సవ సభలు 21వ తేదీన జయప్రదంగా ముగిశాయి. ఉదయం శ్రీ వై. రంగనాయకులు శ్రేష్ఠిశాతీయ జండా ఆవిష్కరించారు. శ్రీ పిటురూరి హృషీకేశగుప్త కార్యదర్శినివేదిక చదివారు. డాక్టర్ వై ప్రకాష్‌కుమార్ స్వాగతం చెప్పారు.

ఉదయం శ్రీ యార్లగడ్డ రంగనాయకులు చౌదరి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ బొడ్డు పల్లి పుష్పోత్తం ప్రసంగించారు.

సాయంత్రం శ్రీ కర్రా వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సభలో "మధురకవి" శ్రీ కాకాని నరసింహారావు ప్రసంగించారు. సమితి అధ్యక్షులు శ్రీ రావుల దేవేంద్రనాథం స్వాగతం చెప్పారు.

శ్రీ గ్రంథి వీరరాఘవులు గుప్త అభివందనలతో సభలు జయప్రదంగా ముగిశాయి.

బాపట్ల తాలూకా యాదవ మహాసభ

చీరాల, ఫిబ్రవరి 28—గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా యాదవ మహాసభ కార్యవర్గ సమావేశం 20వ తేదీన ఇక్కడ శ్రీ చిమటా నారాయణస్వామి అధ్యక్షతన జరిగినది, సభలో అఖిలభారత రజక మహాసంఘాధ్యక్షులు శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు, రాష్ట్ర యాదవ మహాసభ కార్యదర్శి శ్రీ అవుల వీరయ్య, జిల్లా సంఘాధ్యక్షులు శ్రీ సంపతి కోటయ్య, శ్రీయుతులు మల్లారపు పిచ్చయ్య, గవిని చిన వెంకటేశ్వర్లు, టి. మల్లయ్య, వి. చినరాజారావు మొదలయిన వారు పెనుకి బడిన జాతులు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి ప్రసంగించారు. రాజారావు అభివందనలతో సభ ముగిసినది.

ధరవరలు

విజయవాడ, ఫిబ్రవరి 28

బియ్యం ధరలు

సంబర్లు (కిలిది) 100 కిగ్రా	76.02
అక్కుబ్లు	83.41

ధాన్యం ధరలు

అక్కుబ్లు 75 కిగ్రా	29.2
సంబర్లు (కిలిది)	35.2

అపరాలు

సంకులు కొత్తవి 100 కిగ్రా	71.00
మినుములు కొత్తవి	69.00
పెసలు కొత్తవి	80.01
పెసలు పాతవి	83.00
నగలు	128.33
ఉలవగింజలు	113.04
పెరుశనగపప్పు	184.86
పేరుశెనగపప్పు	188.70

మద్రాసు మార్కెట్

మద్రాస్, ఫిబ్రవరి 28—

పేరుశనగమానె ఓపెనింగ్	336.00
ఆముదం నూనె	270.00
పేరుశనగపప్పు	131.00
పేరుశనగపిండి	38.50

బియ్యం రవాణా లారీ పట్టివేత

బాపట్ల అధికారుల చొరవ: నేరస్తులకు రు. 2,520 జరిమానా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, ఫిబ్రవరి 28—గుంటూరు డివిజన్ కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ శ్రీ జి. వెంకటేశ్వరరావు రహస్య ఉత్తరవు మేరకు బాపట్ల కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ శ్రీ జి. చలపతిరావు, అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు శ్రీ ఆర్. వెంకయ్య, శ్రీ వి. నాగేశ్వరరావు సహాయంతో పొన్నూరునుంచి గుంటూరుకు 165 బస్తాల బియ్యం దొంగతనంగా రవాణా చేస్తున్న ఒక లారీని పట్టుకొని, వెంటనే రు. 2,520లు జరిమానా వసూలుచేశారు.

బుధవారం మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	360.00
,, 10 గ్రాములు	3.65

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	కొత్తవి	330.00
	పాతవి	990.00
ఒంగోల్లలో	కొత్తవి	820.00
	పాతవి	870.00
అమలాపురం	పాతవి	861.00
	కొత్తవి	500.00

రూ. 10 లకే రేడియో

బేటరీ పెట్టితో పని చేసే ట్రాన్సిస్టర్ పాకెట్ రేడియో. అన్ని భాగాలకూ గ్యారంటీ

ఇలా జపాన్ ఫ్యాక్టరీ నుంచి నేరుగా వార్తలు వినిపించే ట్రాన్సిస్టర్ రేడియో ఇప్పుడు మీ వద్ద కూడా ఉపయోగించే విధంగా తయారు చేసి మీకు అందిస్తున్నాము. ఇది ఎక్కడైనా తీసుకు వెళ్ళడానికి వీలుగా ఉంటుంది. ఇది ఎక్కడైనా ఎప్పుడైనా ఎక్కడ ఎలా ఉపయోగించినా ఎక్కువగా వినిపించే విధంగా తయారు చేయబడినది. ఇది